ప్రజాశక్తి

శుక్రవారం 6 అక్టోబర్ 2023 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

గృహ నిర్మాణాలు వేగవంతం

బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

గృహ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి ఎంపిడిఎలు, తహశీల్దార్లు,గృహ నిర్మాణ శాఖ అధికారులతో గృహ నిర్మాణాలు, గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గృహనిర్మాణాల పురోగతిలో నిర్లక్ష్యం చేసే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపిడిఓలు,గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రతి రోజు జగనన్న కాలనీ లేఅవుట్లను సందర్శించాలన్నారు. యద్దనపూడి, మార్టూరు గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్లుకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కొల్లూరు,అమత లూరు మండలాల్లో గ్రామీణ గృహ నిర్మాణాల్లో వెనుకబడిన ఉన్నారన్నారు. గృహ నిర్మాణాలకు,ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలకు,గడప గడపకూ మన ప్రభుత్వం పనులకు నిధుల కొరత లేదని తెలిపారు. అన్ని పనులకు బిల్లులు వెంటనే బిల్లులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ శ్రీధర్ ,గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రసాద్, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ అర్జున్, సిపిఒ భరత్ కుమార్, గ్రామీణ నీటి సరఫరాల శాఖ ఎస్ఇ విద్యాసాగర్, పంచాయతీ రాజ్ ఎస్ఇ హరి నారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

టిక్కెట్లపై కనిపించని ధీమా..

- సంక్షేమ ఫలాలు ఎమ్మెల్యేలకు లబ్ధిచేకూర్చ లేదా?
- సిట్టింగ్‌ల్లో సందిగ్ధం
- ఇన్‌ఛార్జుల మార్పులపై తర్జనభర్జన

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

పాలకపక్షంలో రాజకీయ స్పష్టత కనిపించడం లేదు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు తిరిగి టిక్కెట్లపై ఎవరిలోనూ ధీమా కనిపించడం లేదు. ఎవరికి వారే మళ్లీ తమకు టిక్కెట్టు వస్తుందా? లేదా?అనేదానిపై సందిగ్ధంలోనే కొన సాగు తున్నారు. రాజకీయ భవితవ్యంపై ఎటూ తేల్చుకో లేకపోతున్నారు. మళ్లీ సమరానికి సిద్ధమవ్వాలా?లేదా?అనేదీ ఇప్పటికీ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు స్పష్టత రాలేదు. ఎన్నికల బరిలో నిలిపే అభ్యర్థిని ఎంపిక చేయాలంటే అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని విశ్లేషణ చేస్తున్నారు. పనితీరు, పార్టీ కార్యక్రమాలు, సమర్థత, సర్వేలు, నివేదికలు, జనాధరణ..ఇందులోనూ వివిధ వర్గాల ప్రజల నుంచి ఎలాంటి స్పందన ఉందనేదానిపైనే ఇపుడు చర్చసాగుతోంది. పలు రకాల సర్వేలు చేస్తున్నారు. వాటిని నేతలకు అందిస్తున్నారు. మీ చిట్టా ఇదంటూ సమీక్షల్లో చెబుతున్నారు.



ఎమ్మెల్యేలకు గ్రాఫ్ పెరగలేదని తెలుస్తుంది. అందుకే తిరిగి సిట్టింగ్‌లను తిరిగి పోటీలో నిలిపేందుకు అధిష్టానం వెనుకాముందూ ఆలోచించాల్సి వస్తోంది. వాస్తవానికి ఎమ్మెల్యేల పనితీరు ఒకటైతే..రాష్ట్ర ప్రభుత్వం ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా దాని ఫలితం ఎమ్మెల్యేలకు వర్తించలేదా?వాటి ప్రభావం ఎమ్మెల్యేలకు అనుకూలంగా లేదా? ఉందా?అనేది ఇపుడు పరిశీలించాల్సిన అంశం. రాష్ట్ర ప్రభుత్వం జగనన్న పేరుతో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. నేరుగా ఖాతాల్లోకే నగదు జమ చేస్తున్నారు. వీటి వల్ల కుటుంబాల్లో ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు, ఉపాధి అవకాశాలు కలిగాయనే దానిపైనా ఇప్పటి వరకూ పరిశీలనలు కనిపించడం లేదు. సంక్షేమ పథకాల వల్ల వైసిపి గ్రాఫ్ పెరిగిందా? తగ్గిందా?అనేదాని పైనా స్పష్టత లేదు. ఎందుకంటే గత ఎన్నికల కన్నా సీట్లు తగ్గినా అధికారం వస్తుందనే ప్రచారం ముందుంచారు. అంటే సీట్లు తగ్గుతాయని అంగీకరిస్తున్నారు. అంటే గ్రాఫ్ గతం కన్నా తగ్గిందనే భావించాలి. ప్రస్తుతం ఎమ్మెల్యేలపై సర్వే నివేదికలు ఎక్కువ శాతం మందికి వ్యతిరేకంగానే కనిపిస్తున్నాయి. రైతులు, వ్యాపారులు , ఉద్యోగులు, నిరుద్యోగులు, వృత్తి దారులు, వివిధ సామాజిక తరగతుల్లో ఎలాంటి స్పందన ఉందనే దానిపై సర్వేలు చేస్తున్నారు. ఎవరికీ టిక్కెట్లపై స్పష్టత రాలేదు. అధిష్టానం ఏమీ తేల్చలేదు. కారణం వారిపై ఉన్న నివేదికల సారాంశమే. కేవలం సంక్షేమ పథకాల వల్లనే తిరిగి అధికారం దక్కుతుందా? అంటే నమ్మకం లేదు. గెలిచే ఎమ్మెల్యేలపైనే ఆధారపడింది. ప్రస్తుతం పాలకపక్షంలోని సిట్టింగ్‌ల్లో ఎంత మందికి తిరిగి టిక్కెట్లు అనేదీ స్పష్టత లేదు. ఇటీవల పార్టీ కో ఆర్డినేటర్ విజయసాయిరెడ్డి సమీక్షల్లోనే వారి భవితవ్యం తేలిపోయింది. ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా పార్టీ నేతలు ఎలా ధ్వజమెత్తారో ఆయనే స్వయంగా చూశారు. నియోజకవర్గాల్లో అసమ్మతి ఎలాఉందో చూశారు. ఎమ్మెల్యేలకు టిక్కెట్లు ఇవ్వద్దని స్వయంగా మండలస్థాయి నేతలు చెప్పడం గమనార్హం. గతంలో ఎప్పుడూ ఇలా ద్వితీయనేతల దాడి కనిపించలేదు. గ్రూపులు ,గొడవలు, వర్గాలు, కొట్లాటలు వరకూ వెళ్లాయి. వీటిని దారిలోకి తేవడం అంత సులువుకాదు. పగ్గాలు బాలినేనికి అప్పగించినా పూర్తిస్థాయిలో అధికారాలు ▶ 3లో

'సాగు' సాగేనా..?

- వ్యవసాయ రంగంపై జిఎస్‌టి ప్రభావం
- అన్నదాతలపై ఏటా రూ.100 కోట్ల భారం
- పురుగు మందులు, ఎరువు ధరలు పైపైకి
- పెరుగుతున్న పెట్టుబడి ఖర్చు



ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వ్యవసాయాన్నే నమ్ముకున్న అన్నదాత సాగుకు దూరమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. రోజురోజుకూ పెరుగుతున్న పన్నులతో పంటలు సాగు చేయాలంటేనే భయపడే స్థితి నెలకొంది. రబీ, ఖరీఫ్ సీజన్‌ల్లో సుమారు 10 లక్షల ఎకరాలకు పైగా జిల్లాలో పంటలు సాగవుతున్నాయి. ఉద్యాన, వాణిజ్య పంటలు మరో లక్ష ఎకరాలల్లో సాగు అవుతున్నట్లు అంచనా. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో 50 శాతానికి పైగా ప్రజలు ఉపాధి పొందుతున్నారు. ఇంతటి ప్రధాన రంగంపై కేంద్ర ప్రభుత్వం పన్నుల పేరుతో భారం మోపుతోంది. ప్రతి ఏటా రైతులపై రూ.100 కోట్ల మేర జిఎస్‌టి భారం పడుతోంది. వరి సాగుకు పెట్టుబడి ఖర్చులు ప్రతిఏటా పెరుగుతున్నాయి. ఆమేరకు పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదు. దీంతో అన్నదాతలు ప్రతి సీజన్‌లోనూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. అప్పుల బాధలు తాళ్లలేక కొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. మరికొందరు సాగుకు దూరమవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు, ఎరువులు, పురుగు మందులపై విధిస్తున్న జిఎస్‌టి భారాలతో రైతులు అల్లాడుతున్నారు. జిల్లాలో 80 శాతం చిన్న, సన్నకారు రైతాంగమే కావడంతో వారు ఈ అదనపు భారం మోయలేక లబోదిబో మంటున్నారు.

ఏడేళ్లుగా జిఎస్‌టి బాదుడు..

కేంద్ర ప్రభుత్వం 2017 నుంచి జిఎస్‌టిని అమల్లోకి తెచ్చింది. అప్పటి నుంచి క్రిమిసంహారక మందులపై 18 శాతం, యంత్ర పరికరాలపై 12 నుంచి 18 శాతం జిఎస్‌టి వసూలు చేస్తున్నారు. ఎరువులపై పన్నును 5 శాతానికి పరిమితం చేసి, విత్తనాలకు మాత్రం మినహాయింపు ఇచాచరు. మందులు, యంత్ర పరికరాలపై విధిస్తున్న పన్ను శాతంతే పెట్టుబడి ఖర్చులు పెరిగి పోతున్నాయని రైతులు ఆవేదన చెందు తున్నారు. పురుగు ముందుల లావాదేవీలు సీజన్‌కు రూ.100 కోట్ల నుంచి. రూ.150 కోట్ల వరకూ జరుగుతుంటాయి. వ్యవసాయ ఉపకరణాలను రైతులు ప్రతి ఏటా రూ.110 కోట్ల మేర కొనుగోలు చేస్తుంటారు. వీటిపై జిఎస్‌టి కారణంగా జిల్లాలోని రైతులపై ఏడాదికి రూ. 50 కోట్లు మేర భారం పడుతోంది.

పురుగు మందులపై 18 శాతం భారం

రెండు దశాబ్ధాల క్రితం రుతువులు కాలాను గుణంగా నడిచేవి. దానికి తగ్గట్టుగానే పంట లకు చీడ పేదల బెడద తక్కువగా ఉండేది. కాలగమనంలో రుతువులు కూడా గతి తప్పడం ప్రారంభమైంది. రకరకాల కొత్త తెగుళ్లు, చీడపీడలు పంటలకు ఆశిస్తున్నాయి. వాటి నివారణకు అనివార్యంగా క్రిమి ▶ 3లో



రోగులకు మందులు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలినేని

జగనన్న ఆరోగ్య సురక్షతో..

మెరుగైన వైద్య సేవలు : బాలినేని

ప్రజాశక్తి- కొత్తపట్నం

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని అల్లూరు-2 సచివాయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి నంబూరి సూర్యనారాయణ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలినేని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిచేందుకు జగనన్న ఆర్యోగ సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లఅద్దాలు అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం బాలినేని శ్రీనివాసరెడ్డి రిజిస్ట్రేషన్ కౌంటర్, కేషీట్ కౌంటర్, కంటి పరీక్షలు, బీపీ ,షుగర్ తదితర కౌంటర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రవీంద్రారెడ్డి , అల్లూరు ఎంపిటిసి మిట్నసల శాంతారావు, మండల స్పెషల్ ఆఫీసర్ అర్చన, ఎంపిడిఒ సుజాత, తహశీల్దార్ బివి. రమణారావు, కొత్తపట్నం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హేమంత్, నాయకులు విఆర్‌సి. రెడ్డి, కటారి శంకర్ , గోలి తిరుపతిరావు, కో ఆప్షన్ నెంబర్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, PASUPULETI SREENIVASA RAO (oldname) S/o somaiah R/o Gopal rao street, beside Geetha mandir, ADDANKI (VIL&MDL) BAPATLA (DT), AP, india., Have changed my to **PASUPULETI SRINIVASA RAO.**, Here after my name is known as PASUPULETI SRINIVASA RAO for all purposes

CHANGE OF NAME

I, DAMA SRNIVASA RAO (oldname) S/o pothuraju R/o DAMAVARI PALEM, ADDANKI (VIL&MDL) BAPATLA (DT), AP, india., Have changed my to **DAMA SRINIVASA RAO.**, Here after my name is known as DAMA SRINIVASA RAO for all purposes

Before The M.A.C.T. Cum IV Addl. Dist., Judge Tirupati

M.V.O.P.No: 42/2023

N.Subramanyam Reddy ...Petitioner

V/s

P.Ananda Kumar & Others ...Respondents

Notice to Respondent No.2

R2) P.Chenchu Ramaiah S/o Ramaiah, Plot No.101, Sri Sai Lakshmi Enclove, Ram Nagar, 11th line, Ongole, Prakasam Dist.,

పై దావాను వాది అయిన ఎన్.సుబ్రమణ్యం రెడ్డి, 2.9.2022వ తేదీన సుమారు మ॥ 3.00 గంటలకు తిరుపతి రూరల్ మండలములోని 150 బైపాస్ రోడ్డులోని ఆర్.సి.పురం జంక్షన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదములో తనకు కలిగిన గాయములకు నష్ట పరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో వేసి ఉన్నారు. పై దావాలో మీ హాజరు నిమిత్తమై **13.10.2023** వ తేదికి వాయిదా వేసి ఉన్నారు. సదరు తేదీన ఉ॥ 10.30 గం॥లకు కోర్టులో నేరులో కాని, వకీలు ద్వారా గాని హాజరై మీకు కలిగిన అభ్యంతరములు తెలుపుకోవలసినది. లేని ఎడల మీ పరోక్షములో నిర్ణయించబడును.

వాయిదా తేది 13.10.2023

By Order of Court

ఇరుగు శివకుమార్

న్యాయవాది, తిరుపతి. సెల్: 9885235698

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ పోయినవి

ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణం మంగమూరు డొంక జంపని సీతారామయ్య తండ్రి శ్రీరాములు కు చెందిన తేది 25.09.2023 న మా ఇంటి వద్ద నుంచి బండి మీద డిపో కు పోవు మార్గమధ్యంలో ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినవి ఎంత వెతికిననూ కనిపించలేదు. లింక్ డాక్యుమెంట్ నెంబర్ 1016/91 దొరికిన వారు ఈ క్రింది చిరునామా గాని ఫోన్ నెంబర్ కు గాని తెలియపరచవలసినది గా కోరుచున్నాను

ఇట్లు

జంపని సీతారామయ్య

తండ్రి శ్రీరాములు

మంగమూరు డొంక ఒంగోలు

ఫోన్ నెం9963763440

డాక్యుమెంట్స్ పోయినది

ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణం కర్నూలు రోడ్డు శ్రీ నగర్ కాపురస్తులు దారా చంద్రమోహన్ తండ్రి ముసలయ్య కు చెందిన డాక్యుమెంట్ పోయింది తేది 27.09.2023 న మా ఇంటి వద్ద నుంచి బండి మీద కర్నూల్ రోడ్ లో కీర్తి మెడికల్ షాప్ ఎదురు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం లో డబ్బులు తీసుకుని బయటికి వచ్చిన తర్వాత నా బండి లో ఉన్న బ్యాగు పోయింది ఆ బ్యాగులో ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లో రిజిస్టర్ కాబడి ఉన్న డాక్యుమెంట్ నెంబర్ 10418/2021 పోయినది ఎంత వెతికినను కనిపించలేదు దొరికిన వారు ఈ క్రింది చిరునామా గాని ఫోన్ నెంబర్ గాని తెలియపరచవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు

దారా చంద్ర మోహన్

తండ్రి ముసలయ్య

శ్రీనగర్ కాలనీ కర్నూల్ రోడ్ ఒంగోలు

ఫోన్ నెం 9391377478

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్.నెం.722/2021

బ్యాంక్ ఆఫ్ బరోడా (ఇ-విజయ బ్యాంక్)
రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, బేస్తవారిపేట బ్రాంచి ...వాది

వర్సెస్

1.గోనా విజయ్
2.జక్కుల రంగమోహన్ ...ప్రతివాదులు

టు,

1వ ప్రతివాది

గోనా విజయ్ తండ్రి సుందరరావు
నివాసం: యస్.సి.కాలనీ, పాపాయిపల్లె గ్రామం, బేస్తవారిపేట మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలోని వాది బ్యాంక్ దావా ప్లయింటు పరిహారం రాగోరి నీపై దావాను పై కోర్టులో దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు పై కోర్టులో హాజరై నీకేమైన ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా తేది:19.10.2023న యున్నది. నీవు వాయిదా రోజు ఉదయం 10:30ని.లకు నీకు స్వయంగా గానీ లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడుని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు
తేది:04.10.2023 **శ్రీ పురాణం సుబ్రమణ్యం**
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్
వాది పరం అడ్వకేట్స్
గిద్దలూరు.
సెల్ నెం.**9866882586**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్.నెం.96/2023

గంటె ఆంజనేయులు ...వాది

వర్సెస్

షేక్.బీజాన్ మరియు ఇద్దరు ...ప్రతివాదులు

టు,

డి1: షేక్.బీజాన్ భర్త అబ్దుల్ సత్తార్, సుమారు 45సం॥ల వయస్సు, ముస్లిం, వ్యవసాయం, కేరాఫ్ సయ్యద్ సయ్యద్, కాగితాలగూడెం గ్రామం, కాగితాల గూడెం పోస్ట్, కంభం మండలం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.
డి2: షేక్.ఇబ్రహీం తండ్రి సుల్తాన్, సుమారు 50సం॥ల వయస్సు, ముస్లిం, వ్యవసాయం, కేరాఫ్ సయ్యద్ సయ్యద్, కాగితాలగూడెం గ్రామం, కాగితాల గూడెం పోస్ట్, కంభం మండలం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.
డి3: సయ్యద్ అబిద్ తండ్రి మాబు, సుమారు 50సం॥ల వయస్సు, ముస్లిం, వ్యవసాయం, కేరాఫ్ సయ్యద్ సయ్యద్, కాగితాలగూడెం గ్రామం, కాగితాల గూడెం పోస్ట్, కంభం మండలం, కంభం మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ ముగ్గురు ప్రతివాదుల నుండి దావా షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఇంజంక్షన్ దావా మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టునందు దాఖలు చేసియున్నారు. సదరు దావాలో ప్రతివాదులైన మీ ముగ్గురికి ఏమైన ఆక్షేపణలు వున్న యెడల మీరు ముగ్గురు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది: తేది:09.10.2023న ఉదయం 10:30ని.లకు మీరు స్వయంగా గానీ లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమందు మహారాజశ్రీ కోర్టు వారు దావాను విమర్శించి తీర్మానించుదురని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు **శ్రీ కె.రవిప్రకాష్‌బాబు**
తేది:04.10.2023 **వాది పరం అడ్వకేట్**
గిద్దలూరు.
సెల్ నెం.**9866882586**

మహారాజశ్రీ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో : ఒంగోలు

OS No:457/2018

తన్నీరు రాజేష్ ... వాది

V/s

ఆత్మకూరి మహేష్ ... ప్రతివాది

To

ఆత్మకూరి మహేష్, S/o నారాయణ,
చాకలి బజారు, వల్లురు గ్రామం, టంగుటూరు మండలం, ప్రకాశం జిల్లా, పిన్ కోడ్ : 523 272.

పై నెంబర్ దావాలో మీరు ప్రతివాదివై వున్నారు. ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఈ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు నిమిత్తము తేది: **20-10-2023** కి వాయిదా అయివున్నది. నీవు ఆ రోజున పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10:30 గంటలకు** స్వయంగా గాని లేదా వకీల్ ద్వారా గానీ, హాజరై నీయొక్క ఆక్షేపణలు తెలియజేయవలెను. లేని యెడల ఈ దావాను మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలుసుకొనేది.

కోర్టు వారి ఉత్తర్వులతో

వాయిదా : 20-10-2023 **ఇట్లు: దండు రవికుమార్, అడ్వకేట్, ఒంగోలు**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్ 31/2023

దర్శి గుర్రప్ప అలియాస్ చిన్న గుర్రప్ప ...వాది

వర్సెస్

అయ్యపురాజు రాజేంద్రకుమార్ ...ప్రతివాది

టు,

అయ్యపురాజు రాజేంద్రకుమార్
తండ్రి చలపతిరావు, హిందు, సుమారు 50సం.ల వయస్సు, వ్యాపారం, బ్రాహ్మణవీధి, కొమరోలు గ్రామం& మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల నీవు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది:09.10.2023న ఉదయం 10:30ని. లకు నీవు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకొన వలయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు **శ్రీ పి.విజయ్‌కుమార్‌రెడ్డి**
తేది:05.10.2023 **వాదిపరం అడ్వకేట్**
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్.నెం.744/2022

గొంట్లా శంకరరావు ...వాది

వర్సెస్

ఆరెం రమేస్ ...ప్రతివాది

టు,

ఆరెం రమేస్ తండ్రి షట్రక్, 41సం.లు హిందు, సి.ఆర్.పి.ఎఫ్. ఉద్యోగి, ఓబులాపురం గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసి యున్నది. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల తేది:18.10.2023 న ఉదయం 10:30 ని.లకు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని నీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు **శ్రీ ఎస్.వి.నాగేంద్రబాబు**
తేది:05.10.2023 **వాదిపరం అడ్వకేట్,**
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్.నెం.93/2023

కప్పెట జయలక్ష్మి ...వాది

వర్సెస్

భూతరాజు హరీష్‌బాబు ...ప్రతివాది

టు,

భూతరాజు హరీష్‌బాబు తండ్రి నాగయ్య, 31సం.లు హిందు, మిలటరీ సర్వీస్, బ్యాంక్ బజార్, క్రిష్టంశెట్టిపల్లె గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.
Now Working at No.16123196H, Rank : NK, 202 Engr. Regt (MEG) C/o 56 APO, PIN-905202

పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసి యున్నది. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల తేది:17.10.2023 న ఉదయం 10:30 ని.లకు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని నీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు **శ్రీ ఎస్.వి.నాగేంద్రబాబు**
తేది:05.10.2023 **వాదిపరం అడ్వకేట్,**
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్.నెం.553/2022

బ్యాంక్ ఆఫ్ బరోడా (ఇ-విజయ బ్యాంక్)
రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచి మేనేజర్, బేస్తవారిపేట బ్రాంచి ...వాది

వర్సెస్

1.షేక్.మారంబీ
2.షేక్.అబ్దుల్ రజాక్ ...ప్రతివాదులు

టు,

1వ ప్రతివాది

షేక్.మారంబీ భర్త అహ్మద్
నివాసం: ఇంటి నెం.9-30, నెహ్రూనగర్, 4వ లైన్ కందులాపురం గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

2వ ప్రతివాది

షేక్.అబ్దుల్ రజాక్ తండ్రి అహమ్మద్
నివాసం: ఇంటి నెం.9-80, నెహ్రూనగర్, నియర్ ఆర్అడ్‌బి గెస్ట్ హౌస్, కందులాపురం గ్రామం, కంభం మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

పై నెంబరు దావాలోని వాది బ్యాంక్ దావా ప్లయింటు పరిహారం రాగోరి మీపై దావాను పై కోర్టులో దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టులో హాజరై మీకేమైన ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా తేది:01.11.2023న ఉదయం 10:30ని. లకు మీరు స్వయంగా గానీ లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలయును. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడుని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

గిద్దలూరు
తేది:04.10.2023 **శ్రీ పురాణం సుబ్రమణ్యం**
శ్రీ తురగా ఈశ్వర అంజనీకుమార్
వాది పరం అడ్వకేట్స్
గిద్దలూరు.
సెల్ నెం.**9866882586**

IN THE COURT OF THE HONORABLE SENIOR CIVIL JUDGE - BADVEL

I.P.No. 4/2023

1. Kandera Venkata Swamy, S/o. Nageswara Rao, Hindu, aged about 36 years, Business residing at Kandukuru Road, Pamuru Mandal, Pamuru, Prakasam District.
2. Kandera Prasadu, S/o. Nageswara Rao, Hindu, aged about 29 years, Business residing at Kandukuru Road, Pamuru Mandal, Pamuru, Prakasam District.

...Petitioners

Vs

1. Varikunti Bashkar, s/o. Narsimhulu, Hindu, 32 years, Cultivation and Business.
2. Cherukula Sreenivasula Reddy, s/o. Venkata Reddy, Hindu, 40 years, Cultivation and Business.
3. Poko Vinod Kumar,s/o. Not Known, Hindu, 38 years, Cultivation and Business.
4. Vemula Jaya Ramulu, s/o. Pedda Kondaiah, Hindu, 42 years, Cultivation and Business.
5. Thumakelapati Venkateswarlu, s/o. Not Known, Hindu, 45 years, Cultivation and Business.
6. Yarasingu Venkateswarlu, s/o. Not Known, Hindu, 60 years, Cultivation and Business.
7. Guntupalli @ Santupalli Chenuramaiah, s/o. Not Known, Hindu, 60 years, Business.
8. Ambala Sreenivasa Reddy, s/o. Not Known, Hindu, 50 years, Cultivation and Business.
9. Grandhi Rangaiah, s/o. Not Known, Hindu, 55 years, Cultivation and Business.
10. Singaraju Koteswara Rao, s/o. Not Known, Hindu, 34 years, Cultivation and Business.
11. Thodendala Venkata Ramana, s/o. Not Known, Hindu, 32 years, Cultivation and Business.
12. Puvvadi Rambabau, s/o. Not Known, Hindu, 62 years, Cultivation and Business.
13. Gadamsetty Sreenu, s/o. Not Known, Hindu, 39 years, Current Office and Business.
14. Omkaram Venkatarathnam, s/o. Not Known, Hindu, 50 years, Cultivation and Business.
15. Kondati Suresh, s/o. Venkata Subbaiah, Hindu, 42 years, Cultivation and Business
16. Ganjikunta Babu, s/o. Subbaiah, Hindu, 32 years, Cultivation and Business
17. Ganjikunta Suresh,s/o. Subba Rao, Hindu, 37 years, Cultivation and Business
18. Mandla Subbanna, s/o. Chinnaiah, Hindu, 62 years, Cultivation and Business
19. Maddela Venkateswarlu, s/o. Venkata Subbaiah, Hindu, 60 years, Cultivation and Business
20. Pasupuleti Krishna, s/o. Krishnaiah, Hindu, 38 years, Cultivation and Business
21. Vakamalla Jaipal Reddy, s/o. Nasimha Reddy, Hindu, 34 years, Cultivation and Business
22. Palugulla Nirmala, w/o. Bhaskar Reddy, Hindu, 42 years, Cultivation and Business
23. Pulivarthi Raghupathi Rao, s/o. not known, Hindu, 52 years, Cultivation and Business
24. Kotte Venkateswarlu, s/o. not known, Hindu, 60 years, Doctor,
25. Canara Bank, Pamuru, Prakasam District.
26. Co-Operative Bank, Pamuru, Prakasam District.
27. Siddvatam Narashimha Reddy, s/o. Venkata Kondaiah, Hindu, 30 years, Cultivation

Respondents 1 to 27 r/o. Pamuru, Prakasam District.

28. Gopu Ramu, s/o. Not Known, Hindu, 40 years, Cultivation and Vinayaka Studio,
29. Pasupuleti Venkata Rao, s/o. Venkatarathnam, Hindu, 30 years, Cultivation and Business
30. Pasupuleti Ramesh, s/o. Pullamma, Hindu, 30 years, Cultivation and Business

Respondents 28 to 30 r/o. Addanki, Prakasam District.

31. Periboyina Venkateswarlu, s/o. Not Known, Hindu, 40 years, Cultivation and Business
32. Badveli Bhaskar Reddy, s/o. Narashimhulu, Hindu, 35 years, Cultivation and Business
33. Battipati Yerukalamma, w/o. Not Known, Hindu, 70 years, Cultivation and Business
34. Senivarapu Malakondaiah, s/o. Not Known, Hindu, 60 years, Cultivation and Business
35. Bhogala Thirupathamma, w/o. Vasu, Hindu, 45 years, Cultivation and Business
36. Velpula Nagalakshmi, w/o. Balakrishna, Hindu, 35 years, Cultivation and Business
37. Palaketti @ Yelakitti Bharathamma, w/o. Kondaiah, Hindu, 48 years, Cultivation and Business
38. Bhogala Malyadri, s/o. Yerekala Reddy, Hindu, 45 years, Cultivation and Business
39. Vundela Malakondaiah, s/o. Bayyapu Reddy, Hindu, 45 years, Cultivation and Business
40. Bhogala Malakondaiah, s/o. Yerekala Reddy, Hindu, 48 years, Cultivation and Business
41. Vinukonda Khadar Basha, s/o. Not Known Hindu, 55 years, Cultivation and Business
42. Gadamsetty Savithri, w/o. Sai Baba, Hindu, 44 years, Cultivation and Business
43. Cheemaladinne Bharathi, w/o. Not Known, Hindu, 43 years, Cultivation and Business
44. Pinnaka Malyadri, s/o. Not Known Hindu, 47 years, Cultivation and Business
45. Vundela Yerukalamma, w/o. Bayyapu Reddy, Hindu, 65 years, Cultivation and Business
46. Punugoti Khajamma, w/o. Not Known, Hindu, 50 years, Cultivation and Business
47. Dabbugottu Nageswara Rao, s/o. Narasaiah, Hindu, 60 years, Cultivation and Business
48. Vundela Surya Narayana, s/o. Ramachandra Reddy, Hindu, 47 years, Cultivation and Business
49. Vundela Malyadri, S/o. Malakondaiah, Hindu, 55 years, Cultivation and Business
50. Velpula Narasimhulu, s/o. Not Known, Hindu, 65 years, Cultivation and Business
51. Karnati Prabhakar, s/o. not known, Hindu, 40 years, Cultivation and Business
52. Ramachandra Reddy, s/o. not known, Hindu, 60 years, Cultivation and Business
53. Sudhkar, s/o. not known, Hindu, 35 years, Cultivation and Business
54. Manday Malakondaiah, s/o. not known, Hindu, 55 years, Cultivation and Business,

-Respondents 31 to 54 r/o. Guntupalli, P.C.Palli Mandal, Prakasam District.

55. Chintam Varamma, Not Known, Hindu, 48 years, Cultivation and Business, r/o. Kambapadu, C.S.Puram Mandal, Prakasam District.
57. Gangavarapu Lakshumma, w/o. Narayana, Hindu, 65 years, Cultivation and Business, r/o. Reddipalem, Zarugumilli Mandal, Prakasam District.
58. Baliboyina Sreeramulu, s/o. Nagaiah, Hindu, 32 years, Cultivation and Business, r/o Bhumi-Reddipalli, Pamuru Mandal, Prakasam District.
59. Macha Peddiraju, s/o. Malakondaiah, Hindu, 32 years, Cultivation and Business, r/o. Thamatamvaripalli, Kanigiri Mandal, Prakasam District.
60. Vonteri Nagarjuna, s/o. Nagaiah, Hindu, 40 years, Cultivation and Business, r/o. Dadireddipalli, Pamuru Mandal, Prakasam District.
62. Shaik Basha, s/o. not known, Hindu, 57 years, Cultivation and Business, r/o. Ballipalli, Kanigiri Mandal, Prakasam District.
63. Sriram Finance, Kandukuru, Prakasam District.

...Respondents

NOTICE/ SUMMONS TO RESPONDENTS NOS. 1 TO 55, 57 TO 60, 62 AND 63

The Petitioners named above field Petition in the Hon'ble Court to declare them Insolvents for the Total Debts of Rs. 2,63,80,000-00 Owed from you. The case is posted to 03-11-2023 and you are hereby informed through this publication in addition to Notices to be served to you by post and court process. If you failed to appear before the Hon'ble Court on the said date at 10;30 A.M. it will be proceeded basing on the material available.

D.V.S.R. KRISHNA

Advocate for Petitioners, BADVEL.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే ఉపేక్షించం : ఎస్పి

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న 357 మందిపై కేసుల నమోదు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం రాత్రి జిల్లా పోలీస్ అధికారులు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై దాడులు చేసి మొత్తం 357 మందిపై కేసులు నమోదు చేశారు. జిల్లా పోలీసు అధికారులు ప్రతిరోజు నిర్మానుష్యమైన ప్రదేశాలలో, కల్వర్టులు నిరుపయోగంగా ఉన్న ప్రదేశాలలో, స్మశాన వాటికల వద్ద గస్తీ నిర్వహించాలని ఎస్పి ఆదేశించారు. ఆ ప్రదేశాలలో ఎవరైనా మద్యం సేవిస్తుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కొంతమంది చెడు నడత కలిగిన వారు జిల్లాలోని బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ, తీవ్ర నేరాలకు పాల్పడుతున్నారన్నారు. మహిళలకు, పాదచారులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారన్నారు. అనేక నేరాలకు మూల కారణం బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడమే అన్నారు. మద్యం మత్తులో చిన్నచిన్న విషయాలకు కూడా గొడవలు పడి తీవ్ర నేరాలకు దారితీస్తున్నాయన్నారు. కనుక బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై చర్యలు తీసుకుంటే నేరాలు తగ్గుతాయన్నారు. అందులో భాగంగానే 357 మందిపై కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో నేరాల కట్టడికి పోలీస్ శాఖ పటిష్ఠ చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలు కూడా తమ వంతు సహాయ సహకారాలను అందిస్తే నేరాలను నియంత్రించవచ్చునన్నారు. జిల్లాలో ఎవరైనా బహిరంగంగా మద్యం సేవిస్తూ ఉన్నట్లయితే ఆ సమాచారాన్ని వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓకి, లేదా ఎస్పీ బాపట్ల హెల్ప్ లైన్ నెంబర్ 8333813228 కు లేదా టోల్ ఫ్రీ నంబర్ 112, 100 లకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. నేర నియంత్రణలో పోలీస్ శాఖకు ప్రజలు సహకరించాలని ఎస్‌పి కోరారు.



మద్యం సేవిస్తున్న వారికి కౌన్సిలింగ్ ఇస్తున్న జిల్లా పోలీసులు

బెంబేలెత్తిస్తున్న వరుస చోరీలు

ప్రజాశక్తి-పిసిపల్లి

మండలంలోని కోదండరామాపురం దళిత కాలనీలో వరుస దొంగతనాలు జరగడంతో దళితులు బెంబేలెత్తుతున్నారు. బుధవారం రాత్రి పూండ్ల మాలకొండయ్యకు చెందిన రూ.80 వేల విలువ గల గేదెను అపహరించారు. గతంలో జూన్ 12వ తేదీన పూండ్ల భాస్కర్‌కు చెందిన రెండు విద్యుత్ మోటార్లు, పూండ్ల జయమ్మకు చెందిన రూ.40 వేలు విలువ చేసే వ్యవసాయ మోటారు, పూండ్ల యేసుకు చెందిన రూ.40 వేల విలువ చేసే మరో మోటారును, చెరుకూరి మాలకొండయ్యకు చెందిన ఒక మోటారు ఒకే రోజు దొంగతనం జరిగింది. ఆ రోజు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ తమకు ఎలాంటి న్యాయం జరగలేదని బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఈ విధంగా దళిత కాలనీల్లో వరుసగా దొంగతనాలు జరగడం పట్ల వారు ఆందోళన చెందుతున్నారు.

డమ్మీ గన్ చూపి వ్యక్తిపైదాడి

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్లలో పట్టణంలో డమ్మీ గన్ చూపించి గుంటూరు వాసిపై దాడి చేసిన సంఘటన పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద గురువారం సాయంత్రం జరిగింది. పట్టపగలు నడిరోడ్డుపై దుండగులు దాడిలో గుంటూరు వాసికి స్వల్ప గాయమైంది. అక్కడ ప్రజలు ప్రయాణికులు అప్రమత్తమై చుట్టుముట్టేసరికి దుండగులు పరారయ్యారు. అయితే ఈ ప్రాంతంలోనే బంగారు షాపులు ఉన్నాయి. ఇక్కడి షాపు యజమానులకు కావలసిన విధంగా ఆర్డర్లపై గుంటూరులో బంగారు వస్తువులు తయారుచేసి బాపట్లకు తీసుకొస్తారని తెలిసింది. ఈ నేపథ్యంలో బంగారు ఆభరణాలు తస్కరించేందుకు వారిని వెంబడిస్తూ దాడికిపాల్పడ్డారని తెలుస్తోంది.దీనిపై పట్టణ పోలీసులు విచారణ చేపట్టారు.

టిక్కెట్లపై కనిపించని ధీమా..

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చినట్లు కనిపించడం లేదు. ఆయనపాత్రపై ఆయనే ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చింది. ఇక టిక్కెట్ల విషయానికి వస్తే ఆయన పాత్ర ఎంతవేదీ స్పష్టత లేదు. ఇక ఆయనతోపాటు మంత్రి ఆదిమూలపు సురేష్‌కు తప్ప మిగతా వారికి తిరిగి గ్యారంటీ లేదు. అంటే ఎవరిపైనా తిరిగి గెలుస్తారనే నమ్మకం కూడా అధిష్ఠానానికి కనిపించడం లేదనేచర్చ సాగుతోంది. అందుకే టిక్కెట్లు ఖరారు చేయ లేదని తెలుస్తుంది. మార్పులు అనివార్యం. కొందరికి స్థానాలను మార్చే దిశగా ఆలోచిస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జులనూ మార్చే దిశగా వాడివేడిగా భేటీలు సాగుతున్నాయి. పర్చూరు, అద్దంకి నియోజకవర్గాల్లో రాజకీయ పరిణామాలు ఉత్కంఠగా మారుతున్నాయి. అధిష్ఠానం అక్కడ కొన్ని మార్పులు చేర్పులు ఆశించి చర్యలు చేపట్టడమే చర్చకు తావిస్తోంది.

'సాగు' సాగేనా..?

(మొదటిపేజీ తరువాయి)

సంహారక మందులను పిచికారీ చేయాల్సి వస్తుంది. దీంతో పెట్టుబడి ఖర్చులు పెరగడంతో పాటు, దిగుబడుల్లో నాణ్యత లోపిస్తోంది. ఈ నేపథ్యంలో జిఎస్‌టి భారం రైతులను మరింతగా బాధిస్తోంది. దశల వారీగా పన్నుల భారం 18 శాతానికి చేరింది.

పంటలు వేయాలంటేనే భయమేస్తోంది



పంటలు వేయాలంటే భయమేస్తోంది. వ్యవసాయ రంగానికి సంబంధించిన అన్ని వస్తువులపై ధరలు పెంచేస్తున్నారు. పదేళ్ల క్రితం ఎకరాకు రూ. 15 వేలు పెట్టుబడి పెడితే రూ. లక్ష వచ్చేది. ప్రస్తుతం రూ. లక్ష పెట్టుబడి పెడితే బాగా పండితే రూ. లక్షన్నర రావడం గగనంగా మారుతోంది.

పోతుల ఆదినారాయణ, రైతు.

జిఎస్‌టి నుంచి మినహాయించాలి



రైతాంగానికి ఏటికేడు ధరలు వెంటాడుతున్నాయి. పన్నుల రూపంలో పురుగు మందులు, యంత్ర పరికరాలపై ప్రభుత్వం ఇష్టానుసారంగా ధరలు పెంచుతోంది. దీంతో వ్యవసాయం భారంగా మారుతోంది. రైతు బాగుండాలంటే వ్యవసాయ రంగాన్ని జిఎస్‌టి నుంచి మినహాయించాలి.

రువ్వల శ్రీను, రైతు.

ఎలుకల మందు తిని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొండపి

ఎలుకల మందు తిని వ్యక్తి మృతి చెందిన సంఘటన మర్రిపూడి మండలం చిలంకూరు గ్రామంలో చోటు చేసుకుంది. మర్రిపూడి ఎఎస్ఐ రవికుమార్ తెలిపిన వివరాల ప్రకారం పుల్లలచెరువు మండలం సత్తుగుండు గ్రామానికి చెందిన ముడావత్ బాలాజి నాయక్ (30) అనే వ్యక్తి తన భార్యతో కలిసి మర్రిపూడి మండలం చిలంకూరు గ్రామంలో కోళ్ల ఫారం దగ్గర పనిచేయడానికి వచ్చారు. భార్య మద్యం తాగొద్దు అని మందలించడం బాలాజి నాయక్ ఈనెల 4న సాయంత్రం 7గంటల సమయంలో కోళ్లఫారం దగ్గర ఎలుకల మందు తాగాడు.చిలంకూరు గ్రామస్థులు గురువారం ఉదయం 8 గంటల సమయంలో బాలాజి నాయక్ మృతి చెందాడని సమాచారం ఇచ్చారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మృత దేహాన్ని ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు పోస్టుమార్టం నిమిత్తం పంపించినట్లు ఏఎస్ఐ తెలిపారు. భార్య తెలిపిన వివరాల మేరకు కేసు నమోదు చేశామన్నారు.



ఎలుకల మందు తాగి మృతి చెందిన బాలాజీ నాయక్

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులు తీర్చలేక బాకీ దారుల ఒత్తిడి తట్టుకోలేక మనస్తాపంతో ఓ వ్యక్తి గడ్డిమందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మార్టూరు సమీపంలోని ఇసుక దర్శి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు,సమీప బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ఇసుకదర్శి గ్రామానికి చెందిన షేక్ జాన్ వలి (42) వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఇటీవల తమ గ్రామంలో నిర్మిస్తున్న ఇంటి నిర్మాణానికి బయటి వ్యక్తుల వద్ద అప్పులు చేసాడు. ఈ క్రమంలో అప్పు ఇచ్చిన వ్యక్తుల నుండి బాకీ తీర్చమని కొద్ది రోజులుగా ఒత్తిడి పెరగడంతో అప్పు తీర్చే మార్గం లేక, మనస్తాపం చెందిన జాన్ వలి ఈ నెల 4 న వలపర్ల వెళ్లి అక్కడ మద్యంలో గడ్డి మందు కలుపుకొని త్రాగి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. బంధువులు హుటాహుటిన ఘటన స్థలానికి వెళ్లి జాన్ వలిని మార్టూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో 108 వాహనంలో గుంటూరు సర్వజన సమగ్ర ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు ఎస్ఐ కోడూరి కమలాకర్ తెలిపారు. మృతదేహానికి గుంటూరులో పోస్ట్ మార్టం నిర్వహించి బంధువులకి అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



దేవాలయంలో ఎస్సై తో మాట్లాడుతున్న గ్రామస్తులు

దేవాలయంలో చోరీ

రూ.2.2లక్షల విలువైన ఆభరణాలు అపహరణ

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామంలో గల ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం రాత్రి దొంగలు పడి 2 లక్షల 20 వేల రూపాయలు విలువచేసే వెండి ఆభరణాలను దొంగిలించినట్లు రేణింగవరం ఎస్సై కె.కె.తిరుపతిరావు గురువారం తెలిపారు. బుధవారం రాత్రి 12 ఒంటిగంట సమయంలో దొంగలు దేవాలయం ప్రధాన ద్వారం తాళం పగలగొట్టి, దేవాలయంలోకి ప్రవేశించారని, అందులో స్వామివారికి ఉన్న కిరీటం, పాదాలు, వడ్రాణం, మొదలైన ఆభరణాలను తీసుకెళ్లారని చెప్పారు. దేవాలయ పూజారి ఉదయాన్నే పూజ చేసేందుకు దేవాలయం వద్దకు వెళ్లగా, తలుపులు పగలగొట్టి ఉన్నాయని, స్వామి వారి వద్ద ఉన్న ఆభరణాలు పోయినట్లు పూజారి గమనించి తమకు తెలియజేశారని ఎస్సై చెప్పారు. ఈ ఆభరణాలు 20 సంవత్సరాల క్రితం దేవాలయంలో ఏర్పాటు చేశారని, ఇవి 11 కేజీలు బరువు ఉంటాయని చెప్పారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఆటో బోల్తా.. నలుగురుకి గాయాలు

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని అలవలపాడు జాతీయ రహదారి వద్ద, బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం రాత్రి రెండు గంటల ప్రాంతంలో, చీమకుర్తి నుంచి చిలకలూరిపేట వెళ్తున్న ట్రాలీ ఆటో, అలవలపాడు జాతీయ రహదారి స్టేజి వద్దకు రాగానే, ఆటో ప్రమాదవశాత్తు దిమ్మెను ఢీకొని బోల్తా పడింది. ఈ ప్రమాదంలో చీమకుర్తికి చెందిన రాజ్ కుమార్, నవీన్, పవన్, బొజ్జయలకు తీవ్ర గాయాలు అయ్యాయి. రేణింగవరం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వెంటనే 108 సమాచారం ఇచ్చారు. వారిని వెంటనే ఒంగోలు ఆసుపత్రికి తరలించారు. రేణింగవరం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

హత్య కేసులో నిందితుడు అరెస్ట్

రేపల్లె: పట్టణంలో ఈ నెల 3 వ తేదీ మంగళవారం రాత్రి జరిగిన మేకా సాయికుమార్ అనే యువకుడి హత్య కేసులో ముద్దాయి బందెల రాకేష్ ఉరఫ్ బ్లేడ్ హర్ష ను అరెస్టు చేసినట్లు సిఐ నజీర్ బేగ్ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ నిందితుడు మద్యం మత్తులో సాయి కుమారును బీర్ బాటిల్‌తో తలపై మోది, విచక్షణ రహితంగా పొడిచి చంపినట్లు చెప్పారు. గురువారం పెనుమూడి చెక్ పోస్ట్ వద్ద ముద్దాయి బందెల రాకేష్‌ను అదుపులోనికి తీసుకుని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-పుల్లలచెరువు

మండలంలోని ముటుకుల గ్రామ పంచాయతీలో గల తెల్లగట్ల ఎస్సీ కాలనీ సమీపంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారం తెలుసుకొని ఎస్సై శ్రీహరి తెల్లగట్ల గ్రామానికి వెళ్లి డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్ఐ శ్రీహరి తెలిపారు.

కొండపి : కోడి పందెం ఆడుతున్న వారిపై దాడి చేసిన ఘటన కొండపి మండలంలోని పెదకండ్లగుంట – తాటాకులపాలెం గ్రామాల మధ్య పొలాల వద్ద గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ వై.వి రమణయ్య తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో కోడి పందాళ్లు 10 మంది ఆడుతున్నట్లు సమాచారం రావడంతో ఆ ప్రదేశానికి వెళ్లి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.14,600 నగదుతో పాటు రెండు కోళ్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. వారిని పోలీసు స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బతికుండగానే చంపేశారు..

- ఫారం 7 ద్వారా తప్పుడు సమాచారం
- తహశీల్దారు విచారణలో బయట పడిన వైనం
- మార్టూరులో వెలుగుచూస్తున్న అక్రమాలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

టిడిపి మద్దతుదారులకు చెందిన ఓట్లను తొలగించాలనే దురుద్దేశంతో ఫారం 7 ద్వారా అనేక మంది ఓట్లను తొలగించాలని ఒకే వ్యక్తి పేరుతొ నమోదైన ఫిర్యాదులపై అధికారులు విచారణ చేస్తున్నారు. విచారణలో విస్తుగొలిపే వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి. ఓ కుటుంబంలోని మహిళ చనిపోయిందని, ఆమె భర్త మార్టూరులో నివాసం ఉండటం లేదని, ఆ రెండు ఓట్లు తొలగించాలని ఫారం 7ద్వారా మార్టూరు సంపత్‌నగర్‌కు చెందిన వైసిపి నాయకుడు వల్లపు శ్రీను దరఖాస్తు చేశాడు. ఆ ధరఖాస్తుని విచారించడానికి వచ్చిన బిఎల్‌ఓ, మహిళా పోలీస్ ఆ ఇంటికి వెళ్లి విచారించారు. చనిపోయిందని భావిస్తున్న మహిళ ఫోటోలో ఉన్నది తానే అని చెప్పడంతో విచారణ సిబ్బంది నివ్వెరపోయారు. ఈ ఘటన మార్టూరు నుండి నాగరాజుపల్లి వెళ్లే దారిలో ఉన్న కాకతీయనగర్‌లో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే స్థానికంగా గ్రానైట్ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్న తక్కెళ్ళపాటి కేశవులు మార్టూరులోని కాకతీయనగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఆయన భార్య వైదేహి మృతి చెందిందని, ఆమె ఓటు తొలగించాలని ఫామ్ 7ద్వారా ఫిర్యాదు రావడంతో విచారణకు వచ్చానని బీఎల్‌ఓ చెప్పడంతో కేశవులు, ఆయన భార్య వైదేహి దిగ్భ్రాంతి చెందారు. తన భార్య బ్రతికి ఉండగా చనిపోయారని ఎలా ఫిర్యాదు చేస్తారని జరిగిన ఘటనపై తహశీల్దార్ కర్రెద్దుల సుజాతకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన తహశీల్దార్ వెంటనే కాకతీయనగర్‌లో ఉంటున్న కేశవులు, వైదేహి దంపతులను కలిసి జరిగిన ఘటనపై విచారించారు.


ఫారం7 ఓటర్ల దరకాస్తులను విచారిస్తున్న అధికారులు

చర్యలు తీసుకోవాలి : తక్కెళ్ళపాటి వైదేహి

తమ కుటుంబం టిడిపి సానుభూతి పరులమని తక్కెళ్లపాటి వైదేహి తెలిపారు. సంపత్‌నగర్‌కు చెందిన వైసిపి నాయకుడు పల్లపు శ్రీను అనే వ్యక్తి ఉద్దేశపూర్వకంగా తమ కుటుంబంలోని ఓట్లను తొలగించాలనే ఫారం 7ద్వారా తాను చనిపోయినట్లు, తన భర్త కేశవులు మార్టూరులో లేడని తప్పుడు సమాచారం ఇవ్వడం దారుణమని అన్నారు. తక్షణమే సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.


బాధితులు వైదేహి, కేశవులు

ఈఆర్‌ఓకు నివేదిక పంపిస్తాం : తహశీల్దారు సుజాత


తహశీల్దారు సుజాత

బ్రతికి ఉన్న వ్యక్తి చనిపోయినట్లు, ఆమె ఓటు తొలగించాలని ఫారం 7ద్వారా తక్కెళ్ళపాటి వైదేహిపై దరఖాస్తు రావడంతో త్రిసభ్య కమిటీతో విచారణ జరిపామని తహశీల్దారు సుజాత తెలిపారు. అది తప్పుడు ఫిర్యాదుగా విచారణలో వెల్లడయ్యిందని తెలిపారు. తప్పుడు ఫిర్యాదు చేసిన పల్లపు శ్రీనుపై చర్యలు తీసుకోవాలని పర్చూరు నియోజకవర్గ ఈఆర్‌ఓకు నివేదిక పంపామని తెలిపారు. ఇలాంటి తప్పుడు ఫిర్యాదులు ఎవరు చేసినా వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

ప్రజాశక్తి - కారంచేడు

రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు అప్రమత్తంగా, సిద్ధంగా ఉండాలని పర్చూరు వైసిపి ఇన్చార్జి ఆమంచి కృష్ణమోహన్ కోరారు. స్థానిక డాక్టర్ దగ్గుబాటి రామానాయుడు కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం ఎంపిపి నీరుకట్టు వాసుబాబు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. గత కొన్నేళ్ళుగా నియోజకవర్గంలో టిడిపి దొంగ ఓట్లతో గెలుస్తుందని అన్నారు. అలాగే ఉన్నటువంటి దొంగ ఓట్లను గుర్తించాలని అన్నారు. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు చేయాలన్నారు. గతంలో గుర్తించిన దొంగ ఓట్లే కాకుండా ఇంకా పదివేలకుపైగా ఉన్నాయని అన్నారు. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారు తాత్కాలికంగా మైగ్రేషన్, పర్మినెంట్ మైగ్రేషన్ గుర్తించి సంబంధిత ఫారాలను ఎన్నికలు కమిషన్‌కు సమర్పించాలని అన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ జువ్వా శివరాం ప్రసాద్, కొల్రపాటి అనిల్, ముల్లా నూర్ అహ్మద్, ఎంపీటీసీ రత్నకుమారి, వెంకటేశ్వరరెడ్డి, షేక్ మౌలాలి, పాలేటి వీరమ్మ, యార్లగడ్డ పాపారావు, గెడ్డంపూడి ప్రసాద్, సుబ్బరాయుడు, ఆదిపూడి సర్పంచ్ నాగరాజు, చల్ల సుబ్బారెడ్డి, గుమ్మడి రామ్మోహనరావు, కొడవలివారిపాలెం సర్పంచ్ కొడాలి మోహనకృష్ణ, కేశవరపాడు గోగినేని సతీష్ కుమార్, వీరన్నపాలెం సర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఆమంచి కృష్ణమోహన్

కమిషనర్ భాను ప్రతాప్‌కు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి - బాపట్ల

మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్‌కు సెలక్షన్ గ్రేడ్ కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ గురువారం మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పదోన్నతి పొంది కార్పొరేషన్ స్థాయిలో బాధ్యతలు నిర్వర్తించాల్సిన ఆయన కొంత కాలంగా బాపట్లలోనే పనిచేస్తున్నారు. ఆయనకు పదోన్నతి కల్పించి గ్రేడ్ వన్ పురపాలక సంఘమైన బాపట్లలోనే కొంతకాలం కొనసాగేలా ప్రభుత్వం ఉత్తర్వులుజారీ చేసింది. బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి వైస్ చైర్మన్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.


కమిషనర్ భానుప్రతాప్

మత్స్యకారులకు రాయితీపై పరికరాలు

ప్రజాశక్తి - నిజాంపట్నం

మండలంలోని మత్స్యకారులు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న 75శాతం సబ్సిడీతో మత్స్యకారుల వేటకు సంబంధించిన వలలు, లైఫ్ జకెట్స్, బోట్లు మొదలగు పరికరములు కొనుగోలు చేయుటకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని మత్స్యకార అధికారి సందీప్ తెలిపారు. మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్, జిపిఎస్, ఎకో సౌండర్, విహెచ్‌ఎఫ్ సెట్, కొత్త బోటు రూ.5లక్షల యూనిట్, పాత బోటు రిజిస్ట్రేషన్ రద్దు చేస్తారని తెలిపారు. వల, ఇంజను, బోటు కలిపి ఒక్క యూనిట్‌గా తీసుకుంటారని తెలిపారు. 75శాతం రాయితీతో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారుల వాటా కేవలం 25శాతం ఉంటుందని తెలిపారు. అప్లికేషన్ కొరకు, మరింత సమాచారం కొరకు గ్రామ మత్స్య సహాయకులను, లేదా మత్స్యశాఖ అభివృద్ధి అధికారిని

రోజా పై అనుచిత వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి - చీరాల

రాష్ట్ర మంత్రి రోజాపై టిడిపి నేత బండారు సత్యనారాయణ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి ఆయన మాట్లాడారు. మహిళని కూడా చూడకుండా అసభ్య పదజాలలతో దూషించటం దారుణం అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ కంపా అరుణ్, కోడూరి ప్రసాద్ రెడ్డి, కో -ఆప్షన్ కబీర్, వైసిపి మహిళా నాయకురాలు వెంకటేశ్వరమ్మ, బండారు శివపార్వతి, జ్వాలానరసింహం, విజయలక్ష్మి, రమాదేవి నాయకులు షేక్ శుభాని, అప్పల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జంజనం శ్రీనివాసరావు

గైరాహాజరుపై ఎంపిపి ఆగ్రహం

ప్రజాశక్తి - చిన్నగంజాం

అధికారులు హాజరు కాకపోవడంపై ఎంపిపి కోమట్ల అంకమ్మరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఎంపీటీసీలకు సమావేశంలో సమాధానం చెప్పాల్సిన అధికారులు రాకపోవడంపై ఆయన పండిపడ్డారు. తక్షణమే వారికి సంజాయిషీ నోటీసులు జారీ చేయాల్సిందిగా ఎంపీడీఓ కె స్వరూపారాణిని ఆదేశించారు.అసంపూర్తిగా ఉన్న రోడ్ల నిర్మాణాలను వెంటనే చేపట్టాలని, అందుకు నిధులు మంజూరు చేయించాలని ఎంపీటీసీలు సమావేశం దృష్టికి తీసుకొని వచ్చారు. కార్యక్రమంలో ఈఓఆర్డి ఎన్‌వికె మూర్తి, చిన్నగంజాం సర్పంచి రాయని ఆత్మారావు, కడకుదురు సర్పంచి రాజ్యలక్ష్మి, పెదగంజాం సర్పంచి నక్కల కృష్ణ, ఎంపీటీసీ ఆమంచి సుబ్బారావు పాల్గొన్నారు.


స్థలం రికార్డులు పరిశీలిస్తున్న ఎంఎల్ఎ బలరామకృష్ణమూర్తి

ట్యాంకుల నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని చెల్లారెడ్డిపాలెం పంచాయితీ కొణజేటినగర్, చేనేతపురి, జగనన్న కాలనీలలో వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి గురువారం స్థల పరిశీలన చేశారు. కాలనీలలో మౌలిక వసతులతో పాటు త్రాగునీరు అందించేందుకు పైపులైన్ల నిర్మాణం, ఇంకుడు గుంటల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొంజేటినగర్‌లో 40వేల లీటర్ల సామర్థ్యంతో రూ.90లక్షల నిదులు మంజూరు చేసినట్లు తెలిపారు. చేనేతపురి కాలనీకి రూ.80లక్షలు మంజూరైనట్లు తెలిపారు. స్థానిక రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని స్థల సేకరణ చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డీఈ సతీష్ చంద్ర, ఎఈ రామకుమార్, పంచాయతీ కార్యదర్శి కె శివలీల పాల్గొన్నారు.


ఎరిపిల్లి రమణకు నియామక పత్రం ఇస్తున్న కనకరాజు

మత్స్యకార సమస్యలపై పోరాడాలి

ప్రజాశక్తి - చీరాల

మత్స్యకారుల సమస్యలపై ఐక్యంగా పోరాటం చేస్తే సమస్యలు పరిష్కారం జరిగే దిశగా కార్యచరణ చేపట్టాలని జాతీయ మత్యకార సంఘం మండల అధ్యక్షులు దోని కనకరాజు అన్నారు. మండలంలోని వాడరేవులో చీరాల డివిజన్ కార్యవర్గం ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఎపి అధ్యక్షులు మోస అప్పలరాజు మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి కమిటీ సభ్యులు కృషి చేయాలని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యుల నియామక పత్రాలు అందచేశారు. బాపట్ల జిల్లా గౌరవ అధ్యక్షులుగా వాడరేవు మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణాను ప్రకటించారు. జాతీయ మత్యకార సంఘం చీరాల డివిజన్ వర్కింగ్ ప్రసిడెంట్‌గా గంగిరి ఏసుబాబు, జనరల్ సెక్రటరీగా పేర్ల రాజారావు, జాయింట్ సెక్రటరీగా బొందు రాంబాబు, అరిజిల్లి తాతారావు, ఒసిపల్లి ఇస్సాకు, మామిళ్ళ కొండలు, బలగం వెంకటేష్, మోక చిరంజీవి నియమితులయ్యారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చాపల గాలి, బాపట్ల వైస్ ప్రసిడెంట్ పీక్కి సంతోషం, సొసైటీ ప్రెసిడెంట్ దోని శ్రీను, ఏరిపిల్లి కొండరావు, ఎస్ కాసులు, జి సుబ్బారావు, జగ్గారావు పాల్గొన్నారు.

మైనారిటీ హక్కుల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

నూతన మైనార్టీ హక్కుల పరిరక్షణ మండల కమిటీ ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఇస్మాయిల్ బేగ్, ఉపాధ్యక్షులుగా ఇర్ఫాన్ బేగ్ ఎంపికయ్యారు. కార్యదర్శిగా ఎండి సలీంతోపాటు మరో 22మందితో కమిటీ ఎన్నుకున్నారు. ఈ కమిటీ ఎంపిక జనాబ్ మహమ్మద్ ఫరూక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తమపై ఉంచిన బాధ్యతను తూచ తప్పకుండా నిర్వహిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

కాలనీ భూమి రక్షించాలని వినతి

ప్రజశక్తి - చీరాల

వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబును విజయనగర కాలనీవాసులు గురువారం కలిశారు. తమకు ప్రభుత్వం ఇచ్చిన భూములు అన్యక్రాంతం అవుతున్నాయని, తమ భూములకు రక్షణ కల్పించి, ఆ భూమిని బాధిత కుటుంబాలకు పంపిణీ జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. రామాపురం వద్ద 66ఎకరాల ఉమ్మడి భూమి ఇచ్చారని తెలిపారు. తమ భూమిలో అక్రమంగా ఇసుక తవ్వేస్తున్నారని తెలిపారు. ఇసుక అక్రమ తవ్వకాలు నిలుపుదల చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

ఎఒగా రవికుమార్

ప్రజాశక్తి - బాపట్ల


ఎఒ రవికుమార్

స్థానిక ఆర్డిఓ కార్యాలయ పరిపాలన అధికారిగా కె రవికుమార్ గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పదోన్నతిపై బాపట్ల ఆర్డిఓ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా వచ్చారు.

రూరల్ ఎస్‌ఐగా కొండారెడ్డి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్


బాపట్ల రూరల్ ఎస్‌ఐగా వెంకటకొండారెడ్డి

బాపట్ల రూరల్ ఎస్ఐగా డి వెంకట కొండారెడ్డి గురువారం ఉద్యోగ బాధ్యతలు తీసుకున్నారు. గతంలో ఆయన చెరుకుపల్లి ఎస్ఐగా పనిచేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా బాపట్ల రూరల్ ఎస్‌ఐగా ఉద్యోగ బాధ్యత బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణ చర్యలు తీసుకుంటా మని అన్నారు. అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై దృష్టి సారిస్తానన్నారు. రహదారుల భద్రతపై పటిష్ట చర్యలు తీసుకుంటామని తెలిపారు.


ప్రారంభానికి సిద్ధమైన నూతన ప్లాట్‌ఫాం

కొత్త రైల్వే ప్లాట్ ఫారాలు

ప్రజాశక్తి - బాపట్ల

స్థానిక రైల్వే స్టేషన్ ఆధునికరణలో భాగంగా కొత్తగా నిర్మించిన 4, 5ప్లాట్ ఫారాలూ ఈనెల 10నుండి అందుబాటులోకి రానున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. అదేవిధంగా విజయవాడ - చెన్నై మూడో రైల్వే లైను పనులు జరుగుతున్నాయని తెలిపారు.

ప్రాజెక్టులను గాలికి వదిలేసిన ప్రభుత్వం

రైతు సంఘం రాష్ట్ర నాయకులు వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి-మద్దిపాడు

రాష్ట్రంలోని ప్రాజెక్టులను ప్రభుత్వం గాలికి వదిలేసినట్లు ఎపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు తెలిపారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ ఆయకట్టు రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 5 నుంచి 8 వరకూ పాదయాత్ర నిర్వహిస్తున్న నేపథ్యంలో మండలపరిధిలోని మల్లవరం వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో గుండ్లకమ్మ ఆయకట్టు రైతు సంఘం సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుండ్లకమ్మ ఆయకట్టు రైతు సంఘం అధ్యక్షుడు నారిపెద్ది వరహాల చౌదరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ రైతులందరూ ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. ప్రతి రైతు పోరాటంలో పాల్గొన్నప్పుడే పోరాటానికి మంచి బలం చేకూరుతుందన్నారు. రైతు సంఘం రాష్ట్ర నాయకుడు రావుల వెంకయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టులపై నిర్వహణను గాలికి వదిలేస్తున్నారన్నారు. మాజీ ఎమ్మెల్యే బిఎన్.విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గుండ్లకమ్మ ప్రాజెక్టుపై నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తుందన్నారు. ప్రాజెక్టు గేట్లు పెట్టలేని పాలకులు పాలించే అర్హత లేదన్నారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి. ప్రసాద్ మాట్లాడుతూ గుండ్లకమ్మ రైతులు సాగునీరుపై ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కొరకు నిరంతరం పోరాటాలు చేస్తామని తెలిపారు. రైతు సంఘాలు పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు హంగామా చేయడమే తప్ప ప్రాజెక్టు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ ఎడమ కుడి కాలువలు జంగిల్‌తో నిండిపోయినట్లు తెలిపారు. కిసాన్ రైతు సంఘం అధ్యక్షులు చుండూరి రంగారావు మాట్లాడుతూ గుండ్లకమ్మ రిజర్వాయర్ ఏర్పాటు చేసి 14 సంవత్సరాలు కావస్తున్న సంపూర్తిగా పంటలకు నీరు అందించలేని పరిస్థితి లేదన్నారు. ఎన్‌జిరంగా కిసాన్ రైతు సంఘం అధ్యక్షుడు చుంచు శేషయ్య మాట్లాడుతూ కొన్ని గ్రామాల్లో గుండ్లకమ్మ కాలువల వివాదాలు పరిష్కారం కాలేదన్నారు. కనపర్తి సుబ్బారావు మాట్లాడుతూ గుండ్లకమ్మ రిజర్వాయర్ ప్రధాన ముంపు గ్రామమైన గడియపూడి కాలనీకి శ్మశాన వాటికకు స్థలం కేటాయించలేదని తెలిపారు. కాలనీలో ఎవరైనా మరణిస్తే గుండ్లకమ్మ కాలువ కట్టపైనే దహన కార్యక్రమాలు నిర్వహించుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డే హనుమారెడ్డి, కౌలు రైతులు సంఘం రాష్ట్ర నాయకు రాలు లలిత కుమారి, తొట్టెంపూడి వెంకట శేషయ్య, రైతు సంఘం నాయకులు రావి ఉమామహేశ్వరరావు, కె. వీరారెడ్డి, పోకూరి వెంకటేశ్వర్లు, సిహెచ్. వాసు, పోలినేని సుబ్బయ్య, నాగండ్ల వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి ప్రకాష్ రావు, పివి. చౌదరి, పావులూరు అంజయ్య, చుండూరి నాగేశ్వరరావు, గోవిందరాజులు, మండవ శ్రీరామ్ మూర్తి, కాకర్ల విజయకుమార్, మారెళ్ళ శేష తలుపు సాయి, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్

7న శంకరన్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

పాలనా వ్యవస్థను ప్రజల వద్దకు పరుగులు పెట్టించిన ఐఎఎస్ అధికారి ఎస్ఆర్. శంకరన్ విగ్రహాన్ని కలెక్టరేట్ ప్రాంగణంలో నెలకొల్పనున్నట్లు కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. శంకరన్ 13వ వర్ధంతి సందర్భంగా ఈనెల 7న ఆయన విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎపి మానవ వనరుల అభివద్ధి సంస్థ వ్యవస్థాపక డైరెక్టర్ జనరల్.డి చక్రపాణి హాజరుకానున్నట్లు తెలిపారు. విగ్రహ ఆవిష్కరణకు సంబంధించిన కరపత్రాలను కలెక్టర్ గురువారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పిసి.సాయిబాబు,సెర్ప్ కార్యదర్శి సిహెచ్.పార్థసారధి తదితరులు పాల్గొన్నారు.

మోడల్ వ్యవసాయాన్ని పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి- కొత్తపట్నం

మండల కేంద్రమైన కొత్తపట్నం గ్రామంలో రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ప్రకతి వ్యవసాయ విధానంలో సాగుచేస్తున్న మోడల్ వ్యవసాయాన్ని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గురువారం సందర్శించారు. గ్రామానికి చెందిన ఆంజనేయులు తన పొలంలో సాగు చేసిన 22 రకాల కూరగాయలు, ఆకు కూరలు, పప్పు దినుసులు, నూనె గింజల పంటలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదాయ, వ్యయాల గురించి రైతును అడిగి తెలుసుకున్నారు. ఏడాది కాలంలో పొందే ఆదాయం గురించి రైతు అనుభవాలను తెలుసుకున్నారు. పురుగులు మరియు తెగుళ్ల యాజమాన్యం గురించి రైతు వివరించారు. పంట ఉత్పత్తుల మార్కెటింగ్ తెలుసుకున్నారు. మరో రైతు పిట్టు చిన్న వెంకటేశ్వరరెడ్డి ప్రకతి వ్యవసాయ విధానంలో సాగు చేసిన ట్యాగ్ -73 రకం గురించి అడిగి తెలుసుకున్నారు. జ్యోతి అనే మహిళా రైతులు ప్రకతి వ్యవసాయ విధానంలో సాగుచేసిన కూరగాయాలు, ఆకుకూరలను అడిగి పరిశీలించారు. కూరగాయలు, ఆకుకూరల సాగు విధానం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ ర్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ శ్రీనివాసరావు , ప్రకతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి , జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆళ్ళ రవీంద్రా రెడ్డి, ఒంగోలు వ్యవసాయ సహాయ సంచాలకులు రమేష్ బాబు , తహశీల్దారు రమణారావు, మండల వ్యవసాయాధికారి మోహన్ రెడ్డి , విస్తరణ అధికారి అజయ్, ప్రకతి వ్యవసాయ సిబ్బంది నరసింహులు , రెడ్డప్ప, విఎఎ శ్రావణ్, కల్పన, రైతులు తదితరులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ దినేష్ కుమార్

కందిపంట పరిశీలన

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని గుర్రపడియ గ్రామంలో గ్రామ విత్తన పథకంలో భాగంగా రైతులకు గురువారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. తొలుత దర్శి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ టి.వెంకటేశ్వర్‌రెడ్డి, డాక్టర్ ఎం.జాహ్నవి రైతులతో క్షేత్రస్థాయిలో కంది పంటను పరిశీలించారు. కందిలో వెర్రి తెగులు, శిలీంద్రపు ఎండు తెగులును గుర్తించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి.వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వెర్రితెగులు వైరస్ తెగులు అని తెలిపారు. ఈ తెగులు లేత ఆకుపచ్చ రంగు ఆకులను ఆశిస్తుందని తెలిపారు. తెగులు సోకే పూత రాదని తెలిపారు. ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా పంట విత్తిన 60 రోజుల తర్వాత నీటిలో కరిగే గంథకం పొడి 600 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలన్నారు. ప్రోపగెట్ 57శాతం ఇసి 400 మిల్లీలీటర్లు ఎకరానికి 90 రోజుల్లోపు పిచికారీ చేయాలన్నారు. శిలీంద్రపు ఎండు తెగులు నివారణకు కాపరాక్సిక్లోరైడ్ 50శాతం డబ్ల్యుపి 600 గ్రాములు ఎకరానికి మొక్క మొదలు తడిచేలా పిచికారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఒ డి.విజయకుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు కె.వెంకటరావు,కె.శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

ఆకుకూరల సాగుతో ఆదాయం

ప్రజాశక్తి-టంగుటూరు

కూరగాయలు, ఆకుకూరల సాగుతో నిరంతరం ఆదాయం పొందవచ్చునని నేచురల్ ఫార్మింగ్ యూనిట్ ఇన్‌ఛార్జి టి. విజయలక్ష్మి తెలిపారు. మండల పరిధిలోని కందులూరు గ్రామంలో మన్నం వెంకయ్య స్థలంలో ఎటిఎం మోడల్ యూనిట్ సాగును గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ 20 సెంట్లు విస్తీర్ణంలో కూరగాయల సాగు చేపడితే ఆ కుటుంబాలు నిరంతర ఆదాయంతో ఆర్థికాభివద్ధి సాధించవచ్చునన్నారు. అనంతరం కూరగాయల1 యూనిట్ సాగులో పురుగులు, తెగుళ్ళ నియంత్రణ కోసం నీమాస్త్రాన్ని తయారు చేయించి అందులోని మెళుకువలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మన్నం వెంకయ్య, గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు సుజాత, ఐసిఆర్ మరియమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



వీరయ్య చౌదరిని పరామర్శిస్తున్న విజయ్‌కుమార్

దీక్షను విరమింపజేసిన పోలీసులు

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలపరిధిలోని చదలవాడ గ్రామంలో మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్య చౌదరి, భీమినేని తరుణ్ గత నాలుగు రోజులుగా నిరవధిక నిరహారదీక్ష నిర్వహిస్తున్నారు. గురువారం తెల్లవారు జామున ఎస్ఐ హరిబాబు తన సిబ్బందితో కలిసి వచ్చి దీక్షను భగ్నం చేశారు. దీక్షాపరుల ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వారి చేత బలవంతంగా దీక్షను విరమింజేసేందుకు పోలీసులు ప్రయత్నించాడు. దీంతో పోలీసులు, టిడిపి కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. చివరకూ పోలీసులు వీరయ్య చౌదరిని బలవంతంగా 108 వాహనంలోకి ఎక్కించి తరలిస్తుండగా కార్యకర్తలు అడ్డుకున్నారు. వీరయ్య చౌదరి ఆరోగ్య పరిస్థితి విషయమించిదని, ఒంగోలు వైద్యశాలకు తీసుకెళు _న్నట్లు పోలీసులు సర్ధిచెప్పారు. అనంతరం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు అక్కడ డాక్టర్లు పరీక్షించి షుగర్ లెవల్స్ పడిపోయినట్లు తెలపడంతో మెరుగైన వైద్యం కోసం కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఐసియులో ఉంచి డాక్టర్ల పర్యవేక్షణలో వైద్యం అందిస్తున్నారు. చికిత్స పొందుతున్న వారిని మాజీ ఎమ్మెల్యే, టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి బిఎన్. విజయకుమార్, గుమ్మడి సాయిబాబు, కాకర్ల లక్ష్మి వరప్రసాద్ తదితరులు పరామర్శించారు.

జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య

- న్యూస్ క్లిక్ కార్యాలయాన్ని తెరిపించాలి
- జర్నలిస్టులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి
- ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జర్నలిస్టులపై దాడులు హేయమైన చర్య అని, మీడియా సంస్థలపై కేంద్ర ప్రభుత్వం దాడులు చేయించటం మానుకోవాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ ప్రకాశం జిల్లా కమిటీ నేతలు తెలిపారు. ఢిల్లీలో న్యూస్ క్లిక్ సంస్థను మూయిచండం, జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించటాన్ని వ్యతిరేకిస్తూ ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టరేట్ వద్ద జర్నలిస్టులు గురువారం నిరసన తెలిపారు. జర్నలిస్టుల నిరసనకు కాంగ్రెస్, ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌వి. బ్రహ్మం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు గొట్టిపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. స్వతంత్ర మీడియా సంస్థ న్యూస్ క్లిక్ కార్యాలయంపై దాడి చేయటం, జర్నలిస్టుల ఇళ్ళపై సిబిఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించటం దుర్మార్గమన్నారు. న్యూస్ క్లిక్ సంస్థ కార్యాలయాన్ని తెరవాలని, జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసిందని, కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా విభజించిందన్నారు. నిరసన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు శ్రీపతి ప్రకాశం, సిఐటియు నాయకుడు జివి.కొండారెడ్డి, ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర నాయకులు ఎం.అయ్యపరెడ్డి, మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ నగర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీరామ శ్రీనివాసరావు, ఎల్ఐసి నాయకులు బాలచంద్రం సంఘీభావం ప్రకటించారు. నిరసన కార్యక్రమం అనంతరం ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా నేతలు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎస్.వరకుమార్‌ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పి.భాస్కర్ రెడ్డి, ఎన్.జనార్ధన్, రాజశేఖర్, ఒంగోలు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మీసాల శ్రీనివాస్, ఆంధ్రప్రభ బ్రాంచి మేనేజర్ కారసాల అశోక్, బ్యూరో ఇన్‌ఛార్జి ఆర్.శ్రీనివాస నాయక్, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఎవి. రమణారావు, పి9 మేనేజింగ్ డైరెక్టర్ కిరణ్, ఎడిటర్స్ పబ్లిషర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి, సీనియర్ కెమెరామెన్ వి.నాగేశ్వరరావు, సబ్‌ఎడిటర్ వై. శ్రీనివాసులు, జర్నలిస్టులు వి.కోటయ్య, ఎల్.రాజు, సిహెచ్ నరసింహారావు, ఎస్, సురేష్‌కుమార్, యు.శ్రీనివాసరావు, ఎ. ప్రసాద్, అశోక్, ఎన్.శరత్ బాబు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు


సిమెంటు బల్లలు బహుకరిస్తున్న రోటరీ ప్రతినిధులు

సిమెంట్ బల్లలు బహూకరణ

ప్రజాశక్తి - పర్చూరు

భువనగరి రోటరీ క్లబ్ సహకారంతో 16సిమెంట్ బల్లలు నాగులపాలెం రోటరీ కమ్యూనిటీ క్రాప్స్ కు అంద జేశారు. ఈ సందర్భంగా క్లబ్ అద్యక్షులు పి కొండలరెడ్డి మాట్లాడుతూ వాకింగ్ చేసే వృద్దులకు వాకింగ్ చేసే సమయంలో సేద తీరుటకు బెంచీలు ఉపయోగంగా ఉంటాయని తెలిపారు. పర్చూరు రోటరీ క్లబ్ చేసిన ప్రాజెక్ట్స్ పరిశీలించి క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రోటరీ క్లబ్ కార్యదర్శి మహోమధ్ హనీఫ్, పూర్వపు అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞానం ప్రకాష్‌రెడ్డి, డాక్టర్ యంపల బుచ్చిరెడ్డి, పర్చూరు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగబైరు శ్రీనివాసరావు, పంబి సదానందరెడ్డి, తేల్ల రమేష్ చంద్ర, కోమటి ఆంజనేయులు, నాగులపాలెం ఆర్‌సిసి అధ్యక్షులు చాగంటి నాగేశ్వరరావు, కొల్లా శ్రీనివాస రావు పాల్గొన్నారు.


కషాయం తయారు చేస్తున్న డ్వాక్రా మహిళలు

కోడిగుడ్డు నిమ్మరసంతో కషాయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కోడిగుడ్డు, నిమ్మరసంతో తయారు చేసే కషాయం పైరుపై పిచికారి చేస్తే పురుగు నివారణ చేపట్టవచ్చని ఐసిఆర్పి గుర్రం పాండురంగారావు సూచించారు. మండలంలోని ఐలవరంలో గురువారం డ్వాక్రా మహిళలతో కలిసి ఈ కషాయం తయారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డజను కోడిగుడ్డులో సరిపడా నిమ్మరసాన్ని నింపి 20రోజులపాటు నిల్వ చేస్తే కషాయం తయారవుతుందని తెలిపారు. దానిలో ఒక కేజీ నల్ల బెల్లం కలిపి ఉంచితే మూడు నెలల పాటు చెడిపోకుండా ఉంటుందని తెలిపారు. ఈ ద్రావణాన్ని ఎకరాకు 200 నుండి 300 గ్రాముల వరకు పిచికారి చేస్తే పూర్తిగా పురుగు నివారణ జరుగుతుందన్నారు. రైతులు రసాయన ఎరువులు వాడకుండా తక్కువ ఖర్చుతో ఇలాంటి కషాయాలు తయారు చేసుకుని పైరుపై పిచ్చిదారి చేసుకుంటే వ్యవసాయం గిట్టుబాటు అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీఎ సురేష్, ఐసిఆర్పిలు పాల్గొన్నారు.

మంత్రి రోజాపై వ్యాఖ్యలకు ఖండన

ప్రజాశక్తి - బాపట్ల


డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

మంత్రి రోజాపై టిడిపి నేతలు చేసే అనుచిత వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయని మాజీ కేంద్ర మంత్రి, ఎంఎల్‌సి డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన విలేకరులతో గురువారం మాట్లాడారు. రాజకీయాలలో క్రమ శిక్షణ కలిగిన వారందరికీ తలవంపులు తెచ్చే వ్యాఖ్యలు చేస్తున్న వారిపై పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని కోరారు. ఒక హెూదా కలిగిన మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిడిపి నాయకులు, మాజీ మంత్రి బండారు సత్నారాయణను అరెస్టు చేయాలనీ డిమాండ్ చేశారు. ఒక మహిళను కించ పరిచే విధంగా మాట్లాడుతున్న మాజీ మంత్రులు, టిడిపి నేతలకు ప్రజలే బుద్ధి చెపుతారని హెచ్చరించారు. అలాగే సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలు మహిళా మణులు కోసమేనని సూచించారు. మహిళలను గౌరవించని వారిని ఆ భగవంతుడు కూడా క్షమించడని తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు రక్ష


సురక్ష సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కోన రఘుపతి

ప్రజాశక్తి - బాపట్ల రూరల్

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్షని ఎంఎల్ఎ కొన రఘుపతి అన్నారు. పట్టణంలోని 7వ వార్డు అర్బన్ హెల్త్ సెంటర్‌లో గురువారం అరోగ్య సురక్ష వైద్యశిభిరం నిర్వహించారు. ప్రజల చెంతకే వైద్యం అందేలా చేయడం జగనన్న అరోగ్య సురక్ష ఉద్దేశ్యం అన్నారు. ప్రధమ చికిత్స నుంచి శస్త్ర చికిత్స వరకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించిందని అన్నారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ భాను ప్రతాప్, వైద్య అధికారులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కరణం బలరాం

చీరాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి, వైసిపి ఇంచార్జ్ కరణం వెంకటేష్ అన్నారు. పట్టణంలోని మరియమ్మపేట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో గురువారం జరిగిన వైద్యశిభిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, వైసిపి పట్టణ అధ్యక్షులు కోండ్రు బాబ్జీ, కౌన్సిలర్లు గొట్టిపాటి ఎబినేజర్, బత్తుల అనిల్, కంపా అరుణ్, మించాల సాంబశివరావు, పొత్తూరి సుబ్బయ్య, మల్లెల లలిత రాజశేఖర్, గోలి జగదీష్, కో-ఆప్షన్ షేక్ కబీర్, అప్పల శ్రీనివాసరెడ్డి, కోలా శివ, మల్లీ రామకృష్ణ, షేక్ మహిమూద్, తలకాయల సుధీర్, జంగా ప్రేమ్ కుమార్, వాసిమల్ల రత్నం, బొల్లాపల్లి అనిల్ పాల్గొన్నారు.


వైద్యశిభిరం ప్రారంభించిన సర్పంచి బండారు సుమతి

ఇంకొల్లు రూరల్ : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇడుపులపాడులో ఉచిత వైద్యశిబిరం గురువారం నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ బండారు సుమతి ప్రారంభించారు. శిబిరంలో డాక్టర్ అంజలి, శ్రవణ్, సజన్ విజయన్, రాజేష్‌లు 422మందికి వైద్య పరీక్షలు చేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్‌బాబు, ఎంపిడిఓ రాజ్యలక్ష్మి, ఇఓఆర్‌డి శ్రీనివాసరావు, కార్యదర్శి శేషగిరిరావు, సిహెచ్‌ఓ కోటేశ్వరరావు, పిహెచ్‌ఎన్ సహస్ర, సూపర్‌వైజర్లు మౌళి, ప్రభావతి పాల్గొన్నారు.


వైద్యపరీక్షలు చేయిస్తున్న ఎంపిడిఓ రామాంజనేయులు

పంగులూరు : జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల ఆరోగ్యాలు సురక్షితంగా ఉంచుకునే అవకాశం ఉందని ఎంపిడిఓ బి రామాంజనేయులు అన్నారు. మండలంలోని రేణింగవరం లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజల్లోకి తీసుకు వెళుతుందని అన్నారు. వైద్యశిభిరం ప్రారంభానికి 20రోజులు ముందే వాలంటీర్లు ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితులు యాప్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. దీర్ఘకాలిక రోగులు ఎవరైనా ఉంటే నమోదు చేశారని చెప్పారు. గుండె సంబంధిత వ్యాధులు ఉంటే ఆరోగ్యశ్రీ ద్వారా హాస్పిటల్‌కు పంపుతారని అన్నారు. ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కృష్ణ కుమార్ రోగులకు అవసరమైన అన్ని రకాల మందులను అందిస్తున్నాడని, కంటి వైద్యులు కంటి పరీక్షలు కూడా చేసి, అవసరమైన అద్దాలను అందజేస్తున్నామని చెప్పారు. క్యాంపుకు వచ్చిన దీర్ఘకాల రోగులకు నిరంతరం ఫ్యామిలీ డాక్టర్ ద్వారా వైద్య సేవలు అందుతాయని చెప్పారు.

కొల్లూరు : మండలంలోని దోనేపూడిలో జగనన్న సురక్ష ఉచిత వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. అనారోగ్యం ఉన్న వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ ఉచిత క్యాంపులో 454మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 268మంది మహిళలు, 186మంది పురుషులు, 32మంది పాఠశాల పిల్లలు, తొమ్మిది మంది గర్భిణీ స్త్రీలు, 127 మంది కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రమణ, ఎంపీడీఓ ఐ సత్యనారాయణ, ఈఓపీఆర్డి సిహెచ్ రవిబాబు, వైస్ ఎంపీపీ మురాల రాంబాబు పాల్గొన్నారు.


బిపి పరీక్ష చేయించుకుంటున్న కరణం వెంకటేష్‌బాబు

వేటపాలెం : ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్న దేయ్యంతో సిఎం జగన్మోహన్ రెడ్డి సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. పాపాయిపాలెంలో శిభిరాన్ని సందర్శించారు. 424మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, స్పెషల్ ఆఫీసర్ జె రాజా దేబోరా, తాహశీల్దారు అశోక్ వర్ధన్, ఈఓఆర్డి సజ్జ శ్రీలక్ష్మి, పంచాయితీ ప్రత్యేక అధికారి ఐ కాశీ విశ్వనాథం, కార్యదర్శి పరణం పూర్ణ కుమారి, డాక్టర్ బాలరాజు, వైసిపి మండలం అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జెసిఎస్ ఇంచార్జీ లేళ్ల శ్రీధర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, పులి హరికృష్ణ, పులి శ్రీనివాసరావు, గవిని మురళి, గవిని రమేష్, బొమిడ్డి నాగరాజు, పులి తిరుపతిరావు, పులి వెంకట్రావు, గడ్డం చంద్రరావు పాల్గొన్నారు.


మందులు పంపిణీ చేస్తున్న ఎంపి మోపిదేవి వెంకరమణ

చెరుకుపల్లి : జగనన్న సురక్ష ద్వారా పేద, బడుగు, బలహీన వర్గ ప్రజలకు మేలైన వైద్య సేవలు అందించనున్నట్లు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణరావు అన్నారు. చెరుకుపల్లి 2వ సచివాలయ పరిధిలో గురువారం వైద్యశిభిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు పైనం ఏడుకొండలరెడ్డి, సీనియర్ నాయకులు బండారు రామారావు, మాజీ ఎంపీపీ చెన్ను కోటేశ్వరరావు, కామినేని కోటేశ్వరరావు, సర్పంచ్ దేవరకొండ వాణి, నాగుల నరసింహారావు, ఎంపీడీఓ బి శ్రీనివాసరావు, తహశీల్దారు బి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిజాంపట్నం : ప్రతి ఒకరు వ్యక్తి ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో సిఎం జగన్మోహన్ రెడ్డి జగనన్న సురక్ష అమలు చేస్తున్నారని ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు అన్నారు. మండలంలోని బాబాజీపాలెం సచివాలయంలో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష వైద్యశిభిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పిటిసి నర సుబ్బయ్య, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ సురేష్, తాహశీల్దారు నెహ్రూ బాబు, ఈఓపీఆర్డి సునీత, నజీర్ అహ్మద్, తోటకూర సుబ్బారావు, నాజర్ ఖాన్, మాణిక్యరావు, వైద్యులు నాగార్జున, సందీప్తి, ఆదిత్య, సుభాషిణి, అంగన్వాడి సూపర్వైజర్ ప్రసన్న పాల్గొన్నారు.


ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు


వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ రామలక్ష్మి

భట్టిప్రోలు : మండలంలోని గొరిగిపూడి పంచాయతీ కార్యాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. డాక్టర్ సిహెచ్ రామలక్ష్మి వైద్య పరీక్షలు చేశారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ డివి లలిత కుమారి, జెడ్పిటిసి ఉదయభాస్కరి వైద్యశిబిరాన్ని పర్యవేక్షించారు. ప్రభుత్వం ఏడు రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి హనుమంతరావు, సర్పంచ్ గరికపాటి మల్లిక, కార్యదర్శి జెక్రియ, తాహశీల్దారు డి వెంకటేశ్వరరావు, ఎంఈఓ నీలం దేవరాజ్, ఎంపీడీఓ గుమ్మా చంద్రశేఖర్, నాయకులు బాలాజీ, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

పర్చూరు : మండలంలోని వీరన్నపాలెం సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం నిర్వహించారు. 510మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మైత్రేయ, గౌతమ్, లక్ష్మీగౌరి, విషాల్ వైద్య సేవలు అందించారు. ఎంపిడిఓ ప్రద్యుమ్న కుమార్, సర్పంచ్ ఎన్ విజయ, వైస్ సర్పంచ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తహశీల్దారు ఎం శ్రీనివాసరావు

నగరం : మండలలోని ఉల్లిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరాన్ని తహశీల్దార్ ఎం శ్రీనివాసరావు ప్రారంబించారు. మండలంలోని పూడివాడలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిభిరం ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య ప్రారంబించారు. కార్యక్రమంలో దూళిపూడి పిహెచ్సి వైద్యాధికారి భవనశ్రీ, చినమట్లపూడి పిహెచ్సి వైద్యాధికారిణి తులసీ రాజేశ్వరి, మండల ప్రత్యేక అధికారి సైదా నాయక్, సజ్జవారిపాలెం సర్పంచ్ యామిని రాజా, ఎంపీటీసీ ఖాదర్ వలీ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కమిషనర్ విజయసారధి

రేపల్లె : జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విజయ సారధి తెలిపారు. స్థానిక మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన వైద్యశిభిరంలో ఆయన మాట్లాడారు. అనంతరం అంగన్వాడీలు ఏర్పాటు చేసిన న్యూట్రిషన్ ఫుడ్ పరిశీలించారు. పిల్లలకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించడం ద్వారా వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జి ప్రశాంత్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
శుక్రవారం 06 అక్టోబర్ 2023

దున్నపోతుకు అర్జీ ఇచ్చి టిడిపి నాయకుల నిరసన



అద్దంకిలో దున్నపోతుకు వినతి పత్రం ఇస్తున్న టిడిపి నేతలు



సైకిల్ ర్యాలీలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్



కారంచేడులో మహిళల నిరసన ర్యాలి

ప్రజాశక్తి - అద్దంకి

చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా పట్టణంలోని రామా టాకీస్ ఖాళీ స్థలంలో రిలే నిరాహార దీక్షలు 23వ రోజు గురువారం కొనసాగాయి. దీక్షలో జె పంగులూరు మండలం క్లస్టర్ ఇంచార్జి కుక్కపల్లి ఏడుకొండలు, రేణంగివరం మాజీ సర్పంచ్ అమర్తపూడి ఏసోబు, చిన్న, గుడిపాటి సుబ్బారెడ్డి, చందలూరు మాజీ సర్పంచ్ కరి సుబ్బారావు, గుర్రం ఆదిశేఖర్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, రైతు అధ్యక్షులు కాటా అంజయ్య, గుడిపాటి సుబ్బారెడ్డి, చందలూరు మహిళలు పెంటేల కృష్ణమ్మ, కరి జ్యోతి, పెండ్యాల వెంకటలక్ష్మి, మంగమూరు రేణుక, కందిమల్ల వెంకట లక్ష్మమ్మ, పెంటాల వెంకటరత్నమ్మ దీక్షలో కూర్చున్నారు. దీక్షలో వీరికి ముప్పవరం మాజీ సర్పంచ్ దూళిపాళ్ల రామచంద్ర ప్రసాద్, బోళ్ళ బాబురావు దీక్ష కండువాలు వేసి దీక్షను ప్రారంభించారు. దున్నపోతుకు అర్జీలు ఇచ్చి వినూత్న నిరసన ప్రదర్శన చేశారు. దూళిపాళ్ల రామచంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రజా వేదిక విధ్వంసంతో మొదలైన సీఎం జగన్ పాలన అణిచివేత, అరాచకాలు, అక్రమ అరెస్టులతో ముందుకు వెళుతున్నదని అన్నారు. ప్రజలు ఎన్ని విధాలుగా నిరసనలు తెలిపినా, కోర్టులు ఏ విధంగా మొట్టికాయలు వేసినా సీఎం జగన్‌కు దున్నపోతు మీద వర్షం పడినట్లుగానే ఉందని ఆరోపించారు. త్వరలో సీఎం జగన్ కు ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. కార్యక్రమంలో కాటా అంజయ్య, మన్నం త్రిమూర్తులు, నాగినేని రామకృష్ణ, గోలుమూడి శేఖర్, కె అనిల్, ఎం దిలీప్, ఎర్రకుల రామాంజనేయులు పాల్గొన్నారు.

బాపట్ల : స్థానిక టిడిపి కార్యాలయంలో కర్లపాలెం మండల టిడిపి అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, టిడిపి బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, టిడిపి నాయకులు విన్నకోట వీరయ్య నాయుడు, బేతాళం మోహన రాజు దీక్షలో కూర్చున్నారు.

మేదరమెట్ల : చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ గురువారం మండలంలోని రావినూతల ఎన్టీఆర్ విగ్రహం నుండి పమిడిపాడు, కనగాలవారిపాలెం మీదుగా రాచపూడి వరకు భారీ సైకిలు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ పది కిలోమీటర్లపైగా సైకిల్ తొక్కారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనకు సమర గీతం పాడే సమయం ఆసన్నమైందని అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టులే జగన్ ప్రభుత్వానికి గొడ్డలి పెట్టు అవుతాయని అన్నారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తామంతా విశ్వసిస్తున్నామని అన్నారు. రాబోయే రోజులన్నీ తమవేనని, కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జాగర్లమూడి జయకృష్ణ, టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చీరాల దీక్షా శిబిరంలో టిడిపి ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య

చీరాల : చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ టిడిపి ఇంచార్జి ఎంఎం కొండయ్య ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో రిలే దీక్షలు గురువారం నాటికీ 23రోజుకి చేరుకున్నాయి. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసమే బాబును అక్రమంగా అరెస్టు చేశారని అన్నారు. త్వరలోనే కడిగిన ముత్యంలా బయటకు వస్తారని అన్నారు. అప్పటి వరకు కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని అన్నారు. అనంతరం సాయంత్రం ఆయన నిమరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలో టిడిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి కొండ్రు రత్నబాబు, పులిపాటి శేఖర్, గుంటి మల్లికార్జునరావు, గోలి శ్రీనివాసరావు, శిరందాసు కాళిదాసు, తోట సాంబశివరావు, పఠాన్ ఆయుబ్ ఖాన్, రాసాల శ్రీనివాస్, బండి శ్రీనివాసరావు, సిరిపురం రాజమ్మ, కళ్యాణం బుజ్జి పాల్గొన్నారు.

కారంచేడు : చంద్రబాబు అక్రమ అరెస్టును, రిమాండ్ ను వ్యతిరేకిస్తూ స్థానిక టిడిపి కార్యాలయంలో ఎంసి మాజీ ఛైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు గురువారం 27వ రోజుకు చేరాయి. బాబు రావాలి, మా కోసం భవిష్యత్ తరాల కోసం మేము సైతం బాబు కోసం అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షుడు కంభంపాటి నరేంద్ర, మహిళా నాయకులు పాతూరి ఆదిలక్ష్మి, బొయిన శ్రీను, అనిల్, అంబటి సుబ్బారావు, విరవల్లి పార్వతి, ఆకుల లక్ష్మి, సరసు సుధారాణి, జాన్సి, దగ్గుపాటి లక్ష్మి, నాగమణి, బొడవుల గన్, శివ, పాతూరి శివరాం, సాయి పాల్గొన్నారు.

పర్చూరు : అక్రమకేసులు పెట్టి ఎన్నికల్లో టిడిపి నాయకులు, అభిమానులను భయపెట్టి ప్రయోజనం పొందాలనే దుర్మార్గుల ఆలోచన ఫలించదని టిడిపి నాయకులు స్పష్టం చేశారు. అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపినా వెనుకాడే ప్రసక్తే లేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసికి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం చేపట్టిన నిరాహార దీక్షలో మాజీ జడ్పీటీసీ దాసరి ఉషారాణి, ధూళిపాళ్ళ వెంకటస్వామి, కొల్లా బుల్లి బాబు, చెరుకూరి కోటేశ్వరరావు, షేక్ భాషా, జి రమాదేవి, మక్కెన శేఖర్‌బాబు, వీరయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.



రేపల్లెలో టిడిపి నిరసన దీక్షల్లో మహిళలు

రేపల్లె : చంద్రబాబు అక్రమ అరెస్టు రాజకీయ కుట్రలో భాగమని టీడీపీ నాయకులు జీవి నాగేశ్వరరావు అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చేపట్టిన రిలే దీక్షలు 22వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో మండలంలోని చాట్రాగడ్డ, మైనేనివారి పాలెం, సింగుపాలెం గ్రామాల టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఎటువంటి ఆధారాలు లేవని చెప్పారు. త్వరలో చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెనిగళ్ళ సుబ్రహ్మణ్యం, వై ధర్మతేజ పాల్గొన్నారు.



వర్క్‌షాపులో చిప్‌డిజైనింగ్ నేర్చుకుంటున్న విద్యార్థులు

చిప్ డిజైనింగ్ పై వర్క్ షాప్

ప్రజాశక్తి - వేటపాలెం

సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో చిప్ డిజైనింగ్పై వర్క్ షాపును ప్రారంభించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. బిటెక్ 2వ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ సహకారంతో చిప్ డిజైనింగ్ పై వర్క్ షాపును నిర్వహిస్తున్నారని ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె జగదీశ్ బాబు తెలిపారు. ఇసిఇ విభాగాధిపతి కె జగదీష్ బాబు మాట్లాడుతూ ఆధునిక ఎలక్ట్రానిక్స్‌లో చిప్ డిజైనింగ్ ఎంతో ప్రాముఖ్యత వహిస్తున్నదని అన్నారు. దానిపై విద్యార్థులకు అవగాహన అవసరమని అన్నారు. ఈ వర్క్ షాప్ ప్రాక్టికల్స్ నిర్వహించి చిప్స్ తయారు చేయించటం నేర్పిస్తున్నట్లు తెలిపారు. ఈ వర్కషాపులో ఎపిఎస్ఎస్‌డిసి నుండి సిహెచ్ గోపిరాజు, ఎం ఉమా మహేశ్వరరావు విద్యార్థులకు చిప్ డిజైనింగ్ పై అవగాహన కల్పించారు. వాటిని విద్యార్థులచే తయారు చేయిస్తున్నారు. వర్కషాపుకు ఎన్‌వి రాఘవస్వామి కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు.



విద్యార్థికి పిఎం ప్రశంసా పత్రం అందిస్తున్న హెచ్‌ఎం

విద్యార్థికి ప్రధాని ప్రశంసలు

ప్రజాశక్తి - వేటపాలెం

పందిళ్లపల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న కోనంకి భార్గవ్‌కు దేశ ప్రధాని నరేంద్రమోడీ నుంచి ప్రశంసలు లభించాయి. ఈ మేరకు పీఎంఒ నుంచి ప్రశంసా పత్రం పోస్టులో పాఠశాలకు గురువారం చేరింది. చంద్రయాన్3 విజయవంతమైన సందర్భంగా ప్రధాని దేశ వ్యాప్తంగా విద్యార్థులకు ఆన్ లైన్‌లో పది ప్రశ్నలు సంధించారు. వీటికి భార్గవ్ సమయస్ఫూర్తితో సమాధానం ఇచ్చాడు. వీటిని పరిశీలించిన ప్రధాని భార్గవ్ లాంటి యువకులే దేశానికి కావాలని పేర్కొన్నారు. క్రమశిక్షణతో చదువుకుని సమాజాన్ని వెలుగులతో నింపాలని అభినందించారు. ప్రధాని నుంచి వచ్చిన ఈ పత్రాన్ని హెచ్‌ఎం భట్టిప్రోలు వెంకటేశ్వరరావు విద్యార్థి భార్గవ్‌కు అందించారు. ప్రధాని ప్రశంసలు పొంది గ్రామానికి, పాఠశాలకు గుర్తింపు తెచ్చావని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.



హాస్పిటల్ గదుల పక్కనే మెడికల్ వ్యర్థాలతో ఇబ్బందులు

వైద్యశాల పక్కనే వ్యర్థాలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

స్థానిక ప్రముఖ వైద్యశాలలో వ్యర్థాలు, వాడి పారేసిన సెలైన్ బాటిళ్లు రోగుల గదుల పక్కనే పడేస్తున్నారు. రోజుల తరబడి శుభ్రం చేయకపోవడంతో దుర్గంధం వస్తుంది. రోగులకు వాడిన సూదులు, చిరంజీలు అక్కడే పడవేయడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ఆసుపత్రి సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు వాటిని తరలించకపోవడం దుర్గంధం వెదజల్లుతుంది. వాటిని వెంటనే శుభ్రం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.


ఉపాధ్యాయులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - అద్దంకి

అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు స్థానిక మారంవారి సేవాసదన్‌లో ఎపి ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మల ఛారిటబుల్ ట్రస్ట్ తరపున ముగ్గురు విశ్రాంత ఉపాధ్యాయులను గురువారం సత్కారించారు. సభకు షేక్ మస్తాన్ అధ్యక్షత వహించారు. యునెస్కో సూచన మేరకు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం అక్టోబర్ 5న జరుపుతున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం విశ్రాంత ఉపాధ్యాయులను పుట్టంరాజు బుల్లెయ్య పంతులు స్మారకంగా పురస్కారాలు అందించటానికి పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి ముందుకు వచ్చారని అన్నారు. సమాజరూపకర్తలను సన్మానించడం ఒక అదృష్టమని చెప్పారు. తన తండ్రి పేరుకు సార్థకత కల్పించడానికి వారి పేరున ఉపాధ్యాయ సత్కారాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆరుపదులు వయసు దాటిన వారమని అన్నారు. ఇలా సమావేశాల ద్వారా కలుసుకోవడం ఆరోగ్యమని అన్నారు. ఒకరికొకరం కష్టాలు, సుఖాలు పంచుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. పురస్కార గ్రహీత డాక్టర్ యు దేవపాలన సంఘ కార్యక్రమాల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. స్థలదాత చిన్ని మురళీకృష్ణ, గది దాత గోరంట్ల లక్ష్మీనారాయణ, సంఘ సభ్యుల ద్వారా బిల్డింగ్ నిర్మాణం పూర్తి అవుతున్నదని తెలిపారు. పై అంతస్తు నిర్మాణానికి ఆర్థికంగా సహకరించాలని కార్యదర్శి తేలప్రోలు కృష్ణయ్య కోరారు. దాతలకు మారం కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. పుట్టంరాజు బుల్లెయ్య, రామలక్ష్మమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ పక్షాన విశ్రాంత హెచ్‌ఎం పరమాత్ముని కాశీవిశ్వనాథరావు, విశ్రాంత డిగ్రీకాలేజి ఉపన్యాసకురాలు నర్రా శ్రీలక్ష్మిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ధర్మవరపు సీతారామయ్య, ఎ అంజలీదేవి, ఎం వీరస్వామి, లక్కరాజు చంద్ర శేఖర్, బత్తుల అంజయ్య, షేక్ సైదా, కందికట్ల సత్యనారాయణ, సిహెచ్ అంజలి, చెన్నుపల్లి సుబ్బారాయుడు, వై యాకూబ్, ఎన్ శంకరరెడ్డి, పి మురళీధరరావు, జ్యోతి చంద్రమౌళి, గాడేపల్లి దివాకరదత్తు, సందిరెడ్డి వెంకటేశ్వర్లు, కె అనిలకుమార సూరి, నారాయణం బాల సుబ్రహ్మణ్యం, పుట్టంరాజు శైలజ పాల్గొన్నారు.



అద్దంకిలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సభ



కడవకుదురు హెచ్‌ఎం కుర్రా రామారావుకు ఘన సన్మానం

చిన్నగంజాం : మండలంలోని కడవకుదురు జెడ్‌పి ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం పాఠశాల హెచ్‌ఎం కె రామారావు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం కె రామారావును సన్మానించారు. భావిభా భారత పౌరులుగా ఎదగాలంటే ఉత్తమ విద్యార్థులుగా ఉండాలని, క్రమశిక్షణను, పాటించాలని తెలిపారు.

భవన నిర్మాణాలు పూర్తి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణాలను ఈ నెలాఖరులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పురోగతిపై పంచాయతీరాజ్, ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భవనాల నిర్మాణంలో ఆలస్యం అవటానికి గల కారణాలను చెప్పాలన్నారు. భవనాలు మంజూరు చేసి మూడు సంవత్సరాలు అయినప్పటికీ పనుల పురోగతిలో పంచాయతీరాజ్ ఇంజినీర్లు నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. పనులు పురోగతి చూపని ఇంజినీర్ల పై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఇ హరి నారాయణ,గహ నిర్మాణ శాఖ పీడీ ప్రసాద్,డ్వామా పీడీ శంకర్ నాయక్, పంచాయతీ రాజ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

టిడిపి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

ప్రజాశక్తి-చీమకుర్తి

మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంతనూతలపాడు మాజీ ఎమ్మెల్యే బిఎన్. విజయకుమార్ మాట్లాడుతూ ఎలాంటి ఆధారాలు లేకపోయినప్పటికీ చంద్రబాబు నాయుడుపై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. అనంతరం దీక్షా పరులకు నిమ్మరసం అందజేసి దీక్షలు విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు మన్నం ప్రసాదు,కె. గంగాధరరావు, గొల్లపూడి సుబ్బారావు, కాట్రగడ్డ రమణయ్య,జి. రాఘవరావు, యడ్లపల్లి రామబ్రహ్మం,కె.బుజ్జి, నర్రా నాగరాజు, రాచర్ల సురేష్, శ్రీనివాస రావు, బిక్షాలు, పోతుగంటి నాగరాజు, తిరుపతయ్య, గోగినేని కిరణ్,సాయి ,మహిళలు తదితరులు పాల్గొన్నారు. **కొండపి** : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ స్థానిక టిడిపి కార్యాయంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. మండల పరిధిలోని చినకండ్లగుంట పంచాయతీ పరిధిలోని టిడిపి నాయకులు ఈ దీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిహెచ్.నరసారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు బి.యలమందనాయుడు, నాయకులు తుళ్లూరి బాలచెన్నయ్య, రాజవరపు బ్రహ్మానందం, యలమంద, యలమందారెడ్డి, కొండయ్య, అబ్రహం, ఉమామహేశ్వరరావు, వంశీ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



కొండపిలో దీక్షలు నిర్వహిస్తున్న నాయకులు

'జగనన్న సురక్ష'ను సద్వినియోగం చేసుకోవాలి

ఎపి ఆరోగ్య శ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్ బాబు

ప్రజాశక్తి-ఒంగోలు

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజలకు మెరుగైన ఆర్యోగ సేవలు అందిస్తున్నట్లు ఎపి ఆరోగ్య శ్రీ ప్రత్యేక అధికారి డాక్టర్ యాదాల అశోక్ బాబు తెలిపారు. ఒంగోలు నగర పరిధిలోని వెంగముక్కలపాలెం అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని డాక్టర్ అశోక్‌బాబు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ డబ్బు లేని కారణంగా వైద్యం చేయించుకునే విషయంలో ఏ ఒక్కరూ ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థోపెటిక్, హార్ట్ ,కిడ్నీ, జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులతో వైద్యసేవలు అందించాలని సూచించారు. ఇంటి వద్దనే వైద్యం అందించేలా జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసిఏనట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉచిత వైద్యం పొందాల న్నారు. ఈ సందర్భంగా అంగన్ వాడీలు అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. **మద్దిపాడు** : మండల పరిధిలోని బసవన్నపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకర్ బాబు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న ప్రతి ఒక్కరికి కార్పొరేట్ వైద్యం అందించాలని లక్ష్యంతో ముందుకు వెళు న్నారన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి, ఎం. అప్పారావు, నందిపాడు సొసైటీ ప్రెసిడెంట్ చిన్న అప్పయ్య, నాయకులు జి. అయ్యన్న, మజీద్, మోరబోయిన సంజీవరావు, మండవ బాలచంద్రమౌళి, జి. రవి, పంచాయతీరాజ్ శాఖ జిల్లా అధ్యక్షుడు నర్రా సురేష్, జెసిఎస్ కన్వీనర్ బత్తుల శ్రీను, ఎంపిటిసి పి. ప్రభాకర్ రావు, సర్పంచి రావి అరుణ, ఎంపిటిసి రెబ్బవరపు ప్రమీల, ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ డాక్టర్ ఉదయ్ కుమార్, వీరయ్య చౌదరి, పిహెచ్‌సి వైద్యులు, పంచాయతీ సెక్రెటరీ చంద్రశేఖర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు. **టంగుటూరు** : ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని గ్రామ సచివాలయాల డివిజనల్ అభివద్ధి అధికారి ఉషారాణి తెలిపారు. మండల పరిధిలోని మల్లవరప్పాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్ డిఒ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పేద ప్రజలకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించి మరింత ఉత్తమ చికిత్స కోసం ఇతర వైద్యశాలకు పంపించి చికిత్స అందిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా 261 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అందులో 18 మందిని ఒంగోలు రిమ్స్, ఇతర వైద్యశాలలకు రిఫర్ చేసినట్లు వైద్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకుడు మొలకలపల్లి సీతారామయ్య, తహశీల్దారు కొల్లిబోయిన సంజీవరావు, సర్పంచి రాచగర్ల వెంకట్రావు, వైద్యాధికారులు డాక్టర్ ప్రసాద్ బాబు, డాక్టర్ షేక్ రెహానా, ఇఒపిఆర్‌డి నర్రా జగదీష్ బాబు, పంచాయతీ కార్యదర్శి షేక్ జరీనా, సిహెచ్ఒ మాతయ్య, వైసిపి గ్రామ కన్వీనర్ పాటిబండ్ల కమలాకర్, విఆర్ఒ సాయిరాం, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **నాగులుప్పలపాడు** : జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి జడ్‌పిటిసి యాదల రత్నభారతి తెలిపారు. మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యశ్రీ ప్రత్యేకాధికారి యాదాల అశోక్ మాట్లాడుతూ వైద్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం డ్వాక్రా మహిళలు పౌష్టికాహారంతో తయారు చేసి వంటకాలను రుచి చూశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జయమణి, తహశీల్దారు సుజన్‌కుమార్, డాక్టర్లు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. **కొండపి** : ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆర్యోగ సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు స్త్రీ శిశు సంక్షేమ సంఘం చైర్మన్ , జడ్‌పిటిసి మారెడ్డి అరుణ వెంకటాద్రిరెడ్డి తెలిపారు. మండల పరిధిలోని పెదకండ్లగుంట సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ వెంకటాద్రిరెడ్డి మాట్లాడుతూ 20 రోజుల ముందుగా గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి అనారోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించి జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వైద్యపరీక్షలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి భువనగిరి సత్యనారాయణ, ఎంపిటిసి బొల్లా సుబ్బారావు, డిఎల్‌పిఒ ఉషారాణి, తహశీల్దారు పి.సింగారావు, ఎంపిడిఒ రమణమూర్తి, పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ పి.అనుష, సిహెచ్‌సి.వైద్యులు డాక్టర్ నిఖిల్, డాక్టర్ కీర్తి, వైద్య సిబ్బంది, వైసిపి మండల అధ్యక్షుడు ఆరికట్ల కోటిలింగయ్య, జేఏసీ కన్వీనర్ జి.మురళి, వాలంటీర్లు పాల్గొన్నారు. 1**శింగరాయకొండ** : పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిచేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. జరుగుమల్లి మండల పరిధిలోని కె.బిట్రగుంట సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశోక్‌బాబు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో అశోక్‌బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి పేదవాడికి ఆరోగ్యం అందాలనే ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంతో తయారు చేసిన వంటకాలను అశోక్‌బాబు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జలజాక్షి, తహశీల్దారు ఎస్. ఉషారాణి, సర్పంచి నాగరాజ్యం, యుఆర్‌డి అంజలీదేవి, డాక్టర్ సరస్వతి, వైసిపి జరుగుమల్లి మండల అధ్యక్షులు బత్తిన మదన మనోహరరావు, జేసీఎస్ కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వాలంటీర్లు, వైద్యసిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



వైద్యసేవలను పర్యవేక్షిస్తున్న డాక్టర్ అశోక్‌బాబు

శింగరాయకొండలో..

శింగరాయకొండలోని లోటస్ హైస్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపిడిఒ షేక్ జమీ ఉల్లా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్యకష్ణ, డాక్టర్ ఉజ్వల డాక్టర్ వంశీధర్, డాక్టర్ వీరేంద్ర కుమార్, డాక్టర్ కిరణ్, డాక్టర్ రూప, ఆరోగ్య పర్యవేక్షకులు షేక్ మసూద్ అలీ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.



కొండపిలో రోగులతో మాట్లాడుతున్న జడ్‌పిటిసి మారెడ్డి అరుణ, అశోక్‌బాబు

ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా నాసర్‌రెడ్డి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల ఎంపిడిఒ విజయ సెలవులపై వెళ్లారు. దీంతో ఇఒఆర్‌డిగా పని చేస్తున్న ఎం నాసర్‌రెడ్డికి ఇన్‌ఛార్జీ ఎంపిడిఒగా బాధ్యతలు అప్పగించారు. ఈ సంధర్భంగా నాసర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి గడపకూ అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

వాలంటీరు రాజీనామా

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

చంద్రబాబు నాయుడు అరెస్టుతో మనస్థాపానికి గురైన పెద్దదోర్నాల-3 సచివాలయంలో వాలంటరీగా పని చేస్తున్న షేక్ మౌలాలి గురువారం తన వాలంటరీ పోస్టుకు రాజీనామా చేశారు. అనంతరం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో టిడిపిలో చేరారు.

బిందు సేద్యంపై అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండల పరిధిలోని పెద్ద బొమ్మలాపురం రైతులకు మెక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో బిందు సేద్యం, పరికరాల వినియోగం ఎరువులు, పంటలసాగు యాజమాన్య పద్ధతులపై యర్రగొండపాలెం ఉద్యాన శాఖాధికారి పి.ఆదిరెడ్డి వివరించారు. బిందు సేద్యం ద్వారా ఎరువులు, యాజమాన్య పద్దుతుల గురాఇంచి ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. పేద్య పరికరాలను శుభ్ర పరుచు విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కె వెంకటేశ్వర్లు, మల్లూ నాయక్, కంపెనీ ప్రతినిధులు సుబ్బారెడ్డి, రాజీవ్, రైతులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-పామూరు

తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం సంతోషకరంగా ఉందని కస్తూరిబా గాంధీ కళాశాల ప్రిన్సిపల్ కె. సుజ్జన తెలిపారు. ఈనెల 4న కందుకూరులోని టిఆర్‌ఆర్ గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో నిర్వహించిన అండర్-19 హ్యాండ్ బాల్ పోటీలలో ఇంటర్ విద్యార్థినులు హేమలత, కె స్రవంతి, ఎం.మానస పాల్గొని ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆమె తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ సుజ్జన , వై సుజాత . ఉపాధ్యాయునులు అభినందించారు.

బధిరుల పాఠశాలలో అన్నదానం

ప్రజాశక్తి - పొదిలి

పొదిలి నగర పంచాయతీ వైసిపి అధ్యక్షురాలు ఎస్‌కెజ నూర్జహాన్ బేగం జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక మండల పరిషత్ ఆవరణలోని బధిరుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకురాలు షేక్ నూర్జహాన్ బేగం, మండల ఎఇ మస్తాన్‌వలి దంపతులు విద్యార్థులు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం ఎంఇఒలు శ్రీనివాసరెడ్డి, పేరం నాగలక్ష్మి తదితరులు నూర్జాహన్‌బేగంను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.